నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

1

నల్లగొండ

గురువారం | జనవరి 30, 2025 | www.navatelangana.com

రైతులకు అందుబాటులో యూరియా

- ఏవో సైదానాయక్



నవతెలంగాణ-మిర్యాలగూడ

రైతులు యూరియా కోసం ఇబ్బంది పడాల్సిన అవసరం లేదని, దగ్గరలోని సహకార కేంద్రాలకు వెళ్లి యూరియా కొనుగోలు చేసుకోవచ్చని ఏవో సైదానాయక్ అన్నారు. బుధవారం పట్టణంలోని పీఏసీఎస్, డీఎన్‌సీఎంఎస్ కేంద్రాలను ఆయన సందర్శించి యూరియా స్టాక్‌ను పరిశీలించి మాట్లాడారు. ప్రైవేట్ ఫర్టిలైజర్ దుకాణదారులు యూరియాను ఎమ్మార్పీ ధరకంటే అధికంగా అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొత్తగా పొలం పాస్‌బుక్కులు పొందిన రైతులు రైతు భరోసా కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆయన వెంట సిబ్బంది ఉన్నారు.

పోలీస్ స్టేషన్‌కు టీవీ బహూకరణ

నవతెలంగాణ -పెద్దవూర



పెద్దవూర పోలీస్ స్టేషన్ లో సీసీ కెమెరాల ఏర్పాటు గురించి ఉట్లపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ మండల సీనియర్ నాయకులు తొడిమ సుధాకర్ రెడ్డి ఎస్ ఐ వీరబాబు అడగ్గానే తన వంతుగా రూ.55వేల విలువగల 55 ఇంచుల సామ్సంగ్ టీవీనిబుధవారం బహూకరించారు. దాతలు ముందుకు వచ్చి పోలీస్ స్టేషన్ కు టీవీ బహుమతి గా ఇవ్వడం పట్ల సాగర్ సీఐ బీసన్న హర్షం వ్యక్తం చేశారు. ఇంకా దాతలు ముందుకు వచ్చి సీసీ కెమెరాలు ఏర్పాట్లు గురించి సహకరించగలరని కోరారు.అనంతరం దాత సుధాకర్ రెడ్డిని సన్మానించారు.ఈ కార్యక్రమంలో అశోక్ నాయక్, మంగ్త నాయక్, నాగయ్య లక్ష్మణ్ నాయక్ మరియు పోలీస్ సిబ్బంది కిషన్ నాయక్, రాజు, మట్టయ్య, సైదిరెడ్డి పాల్గొన్నారు.

సీపీఐ(ఎం)రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులుగా జూలకంటి రంగారెడ్డి

- రాష్ట్రకమిటీ సభ్యులుగా నల్లగొండ జిల్లా నుండి నలుగురు ఎంపిక







నవతెలంగాణ-మిర్యాలగూడ

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులుగా మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ఎన్నికయ్యారు. ఈనెల 25 నుంచి 28 వరకు సంగారెడ్డిలో జరిగిన ఆ పార్టీ రాష్ట్ర 4వ మహాసభలో ఆయన్ను నాల్గవసారి రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 15 మంది రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులలో ఆయన ఒకరు. కాగా మిర్యాలగూడ నియోజకవర్గం నుండి 1994, 2004, 2009లలో మూడుసార్లు ఎమ్మెల్యేగా పనిచేశారు. అంతకు ముందు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులుగా, రాష్ట్ర కమిటీ సభ్యులుగా పని చేశారు. ప్రస్తుతం అఖిలభారత కిసాన్ సభ ఉపాధ్యక్షునిగా ఉన్నారు.

రాష్ట్ర కమిటీ సభ్యులుగా నల్లగొండ జిల్లా నుండి నలుగురిని ఎన్నుకున్నారు. రాష్ట్ర కమిటీ సభ్యులుగా తుమ్మల వీరారెడ్డి, ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, నారి ఐలయ్య, డబ్బికార్ మల్లేశంలను ఎన్నుకున్నారు.

కాన్పుల్లో సిజేరియన్‌ల సంఖ్య తగ్గించాలి

- వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్



నవతెలంగాణ-నాగార్జునసాగర్

ప్రభుత్వ ఆసుపత్రులకు కాన్పుల కోసం వచ్చేవారిలో సిజేరియన్ డెలివరీల సంఖ్యను తగ్గించేందుకు కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్ ఆదేశించారు. నాగార్జునసాగర్ లోని కమల నెహ్రూ ఏరియా ఆసుపత్రిలో బుధవారం నాడు ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలోని జిల్లా ఏరియా ఆసుపత్రుల మరియు ఏరియా ఆసుపత్రుల డీసీహెచ్ ల తో, సూపరిండెంట్లతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. అంతకు ముందు నాగార్జునసాగర్ కమలా నెహ్రూ ఏరియా ఆసుపత్రికి చేరుకున్న డాక్టర్ అజయ్‌కుమార్ సాగర్ ఆస్పత్రిలో రోగులకు అందుతున్న సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రులలో రోగులకు అందిస్తున్న వైద్య సేవలను మెరుగుపరచాలని దానికి అనుగుణంగా తమ విధివిధానాలను అలవర్చుకోవాలని సూచించారు. ఇప్పుడిప్పుడే ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాన్పుల సంఖ్య పెరుగుతూ ఉందని , ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకు నమ్మకం కలిగేలా వైద్య సేవలు అందించాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులలో సాధారణ కాన్పులను సంఖ్యను పెంచేలా ప్రయత్నం చేయాలని అన్నారు. ఏరియా ఆసుపత్రిలో పరిధిలో మౌలిక సదుపాయాల కొరత ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఈ సమావేశంలో నాగార్జునసాగర్ కమల నెహ్రూ ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ హరికృష్ణ, డాక్టర్ భాను ప్రసాద్ నాయక్, నల్గొండ డాక్టర్ డిసిహెచ్ డాక్టర్ మాతృనాయక్, సూర్యపేట ఏరియా ఆసుపత్రి డిసిహెచ్ డాక్టర్ వెంకటేశ్వర్లు, యాదాద్రి జిల్లా ఏరియా ఆసుపత్రి డిసి హెచ్ డాక్టర్ చిన్నానాయక్ లతోపాటు దేవరకొండ మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రిలో సూపర్డెంట్లు పాల్గొన్నారు.

విధి నిర్వహణలో.. అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు

- కలెక్టర్ ఇలా త్రిపాఠి



నవతెలంగాణ -నాగార్జునసాగర్

విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శించిన సిబ్బందిపై చర్యలు తప్పవని నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి హెచ్చరించారు. బుధవారం హాలియా పట్టణంలోని పీహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆస్పత్రి సిబ్బంది హాజర్ రిజిష్టర్‌ను పరిశీలించారు. పరిసరాలను తనిఖీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఆస్పత్రిలో కొంత మేరకు స్టాఫ్ అవసరం ఉందని వైద్య ఉన్నధికారుల దృష్టికి తీసుకువెళ్తానని చెప్పారు. అనంతరం కేజీబీవీ బాలికల హాస్టల్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్టల్ వంట సరుకులను వండిన ఆహారాన్ని పరిశీలించి విద్యార్థుల క్షేమ సమాచారాన్ని తెలుసుకున్నారు. ప్రభుత్వం కేటాయించిన మెనూను సక్రమంగా అమలు చేయాలని సిబ్బందికి సూచించారు. హాలియా వ్యవసాయ మార్కెట్ లో కందుల కొనుగోలు కేంద్రాన్ని మంజూరు చేయాలని మార్కెట్ కమిటి చైర్మెన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి కలెక్టర్‌ను కోరారు.

రేవంత్ రెడ్డిది ప్రజా పాలన... కేసీఆర్‌ది గడీల పాలన

- కేటీఆర్ వన్నీ దగుల్బాజీ మాటలు
- బీజేపీ, బీఆర్‌ఎస్‌లు ఒక్కటే
- డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్
- నల్లగొండలో కేటీఆర్ రైతుధర్నా ఒక డ్రామా
- పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి



నవతెలంగాణ-క్లాక్‌టవర్

సీఎం రేవంత్‌రెడ్డిది ప్రజా పాలన అని, కేసీఆర్‌డి గడీల పాలన అని ,నల్లగొండలోని రైతుధర్నా కార్యక్రమంలో కేటీఆర్ దగుల్బాజీ మాటలు మాట్లాడారని డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ విమర్శించారు. బుధవారం నల్లగొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంప్ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మెన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మాజీ వైస్ చైర్మెన్ అబ్బగోని రమేష్ గౌడ్ తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పదేళ్ల బీఆర్‌ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ విస్మరించిందన్నారు. ఏ ఒక్కరికి ఇల్లు నిర్మించి ఇవ్వకుండా మోసం చేసిందని ఆరోపించారు. ప్రాజెక్టుల పేరుతో రాష్ట్రాన్ని తండ్రి, కొడుకులు దోచుకున్నారని విమర్శించారు. అధికారం కోల్పోయిన తర్వాత పిచ్చి పట్టినట్లుగా మాట్లాడుతున్నారన్నారు. గతంలో ప్రజలు, రైతుల సమస్యల కోసం ధర్నాలు చేస్తే ధర్నా చౌకాను ఎత్తివేసింది నిజం కాదా అని ప్రశ్నించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నల్లగొండలో ఫ్లోరైడ్ సమస్య కోసం పోరాటం చేశాడని, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం మంత్రి పదవిని సైతం త్యాగం చేశాడని అన్నారు. మంత్రులను విమర్శించే స్థాయి కేటీఆర్ కు లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేస్తుందని అన్నారు. మంత్రిగా ఉన్నప్పుడు జగదీశ్ రెడ్డి జిల్లా అభివృద్ధికి చేసిందేమీలేదన్నారు. బయటకు వేర్వేరుగా కనిపిస్తున్నప్పటికీ బీఆర్‌ఎస్, బీజేపీ పార్టీలు ఒక్కటేనని పేర్కొన్నారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డిలి మాట్లాడుతూ నల్లగొండలో కేటీఆర్ రైతుధర్నా ఒక డ్రామా అని అభివర్ణించారు. నల్లగొండ గడ్డ కోమటిరెడ్డి వెంకటరెడ్డి అడ్డా అని స్పష్టం చేశారు.కెసిఆర్ దేవరకొండకు వచ్చినప్పుడు సొరంగం మార్గాన్ని కుర్చీ వేసుకొని పూర్తి చేస్తానని, డిండి ప్రాజెక్టును పూర్తి చేసి దేవరకొండను సస్యశ్యామలం చేస్తానని హామీ ఇచ్చి ప్రజలను మోసం చేసింది మీరు కాదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నల్గొండ పట్టణంతో పాటు నియోజకవర్గంలోని గ్రామాలకు సబ్ స్టేషన్లు, గ్రామాలకు కోట్లాది నిధులతో రోడ్లు, నల్గొండ పట్టణంలో ఇంకా ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేశాడని అన్నారు. మున్సిపల్ మాజీ చైర్మెన్‌బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మాజీ వైస్ చైర్మెన్ అబ్బగోని రమేష్ గౌడ్ మాట్లాడుతూ బీఆర్‌ఎస్ అధికారంలో ఉన్నప్పుడు నల్లగొండను దత్తత తీసుకొని అభివృద్ధి చేస్తానని చెప్పిన కేసీఆర్ ఇక్కడి ప్రజలను నిలువునా మోసం చేశాడని విమర్శించారు. నల్లగొండలో రైతు మహా ధర్నా పేరుతో కొత్త డ్రామాకు తెర తీశారని ఆరోపించారు. నల్లగొండలో బీఆర్‌ఎస్ సంక్షేమ పథకాలు శిలాఫతకాలకే పరిమితమయ్యాయి తప్ప అమలు చేసిన దాఖలాలు లేవన్నారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ జూకూరి రమేష్, డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, కాంగ్రెస్ పార్టీ, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు జూలకంటి శ్రీనివాస్, ఇబ్రహీం, జూలకంటి సైదిరెడ్డి, పిల్లి రమేష్ యాదవ్, కత్తుల కోటి,వజ్జ రమేష్ యాదవ్, కిన్నెర అంజి , గురిజ వెంకన్న, జానీ యాదవ్, కంచర్లకుంట్ల వెంకటరెడ్డి, గాలి నాగరాజు, కంచర్ల ఆనంద్ రెడ్డి, పెరిక హరిప్రసాద్ పాల్గొన్నారు.

కల్యాణ లక్ష్మీ చెక్కులు పంపిణీ

నవతెలంగాణ - చండూరు



స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో 55 మంది కల్యాణ లక్ష్మీ లబ్దిదారులకు తహసీల్దార్ దశరథ నాయక్ బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో చండూర్ పట్టణ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్ గౌడ్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మెన్ దోటి సుజాత వెంకటేష్ యాదవ్, మాజీ సర్పంచులు కోడి గిరి బాబు,నల్లగంటి మల్లేశం, భూతరాజు దశరథ, గుండూరి జనార్ధన్, ఎండీ ముజ్జు, పన్నాల లింగయ్య,ఐతరాజు మల్లేష్, కారింగు రామూర్తి, భూతరాజు వేణు, బోడ వెంకటేశం,బెల్లంకొండ శేఖర్,ఇరిగి వెంకటేశం,చొప్పరి లింగయ్య, కన్నెబోయిన నాగరాజు, ఇరిగి చరణ్, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

సబ్ జూనియర్ త్రోబాల్ క్రీడాకారుల ఎంపిక

నవతెలంగాణ- చిట్యాల

మున్సిపాలిటీ పరిధిలోని గ్రీన్ గ్రో పాఠశాలలో ఫిబ్రవరి 1న రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ త్రోబాల్ క్రీడాకారుల ఎంపిక నిర్వహిస్తున్నట్లు నలగొండ జిల్లా త్రోబాల్ అసోసియేషన్ అధ్యక్షుడు పూర్ణచంద్ర రాజు, కార్యదర్శి మోత్కూరు యాదయ్య లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు ఈ పోటీలకు డిసెంబర్ 1- 2009 సంవత్సరము తర్వాత జన్మించిన బాల బాలికలకు అర్హత ఉంటుందని ఆసక్తి గల క్రీడాకారులు ఫిబ్రవరి ఒకటో తేదీ శనివారం ఉదయం 9 గంటల లోపు వారి యొక్క డేట్ అఫ్ బర్త్ సర్టిఫికెట్ తో గ్రీన్ గ్రో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు రాముని సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలియజేశారు.

జీతాలు ఇప్పించాలని ఎంపీడీఓకు వినతి

నవతెలంగాణ-దామరచర్ల

తమకు జీతాలు ఇప్పించాలని కోరుతూ ఉపాధి హామీ ఉద్యోగులు బుధవారం ఎంపీడీఓకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత మూడు నెలలుగా జీతాలు ఇవ్వక పోవడంతో తాము తీవ్ర ఇబ్బందులు ప డ ు త ు న్నా మ ని వాపోయారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మొదలు పెట్టిన నాలుగు పథకాలలో ఒకటైన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కోసం ఎంతో కష్ట పడ్డట్లు చెప్పారు.ఇంటి అద్దె తోపాటు, విధులకు హాజరు కావడానికి బస్ చార్జీకి ,పిల్లల స్కూల్ ఫీజులు కట్టడానికి డబ్బులు లేక నానా అవస్థలు పడుతున్నట్లు చెప్పారు.తక్షణమే తమకు జీతాలు చెల్లించి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఉద్యోగులు ,సిబ్బంది పాల్గొన్నారు.



మానవత్వానికి మారు పేరుగా డాక్టర్ ఆలేటి

నవతెలంగాణ-నకిరేకల్

మానవత్వానికి మారుపేరుగా డాక్టర్ ఆలేటి శ్రీనివాస్‌గౌడ్ నిలిచారు వివరాలలోకి వెళితే సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం జాజిరెడ్డి గూడెంకు చెందిన కడారి లలిత, కుమారస్వామి చాలా నిరుపేద కుటుంబానికి చెందినవారు. ఇల్లు కూడా లేకుండా గొర్రెలు కాసుకుంటూ జీవనోపాధి గడుపుతున్నారు. బుధవారం సాయంత్రం ఇంటికి వస్తుండగా శాలిగౌరారం మండలం పేర్క కొండారం గ్రామ సమీపంలో ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో లలితకు కాలు విరిగి నుజ్జునుజ్జయింది. కుమారస్వామికి తీవ్ర గాయాలయ్యాయి. దీంతో చికిత్స కోసం వారిని హైదరాబాదులోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అధిక మొత్తంలో ఖర్చవుతుందని ఆసుపత్రి వైద్యులు చెప్పగా కట్టలేని పరిస్థితిలో వారు పవన్ సాయి హాస్పిటల్ యాజమాన్యాన్ని కలిశారు. ప్రమాదంలో ఉన్న ఆ నిరుపేదలను చూసి చలించిన ఆసుపత్రి అధినేత డాక్టర్ ఆలేటి శ్రీనివాస్ గౌడ్ తక్కువ ఖర్చుతో వైద్యం చేసి కుటుంబానికి అండగా నిలిచారు. తమ కుటుంబాన్ని దేవుడులా ఆదుకున్నాడని వైద్యుడికి జీవితాంతం రుణపడి ఉంటామని ప్రమాద బాధితులు పేర్కొన్నారు.



పారదర్శకంగా లబ్దిదారులను ఎంపిక చేయాలి

- ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



నవతెలంగాణ-మిర్యాలగూడ

ప్రభుత్వం అమలు చేసే పథకాలలో లబ్దిదారుల ఎంపికలో పారదర్శకతను పాటించాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీరాజ్, ఉపాధిహామీ అధికారులు, సిబ్బందితో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆత్మీయ భరోసా పథకంలో లబ్దిదారుల ఎంపికను ఏ ప్రాతిపదికన నిర్వహించారంటూ అధికారులను అడిగి తెలుసుకున్నారు. గతంలో ఉపాదిహామి సిబ్బంది తమ విధులు సక్రమంగా నిర్వహించకపోవడం వల్ల 20రోజుల పనిదినాలు లేక ఆత్మీయ భరోసాకు కూలీలు దూరమయ్యారన్నారు. ఇప్పటినుంచైనా ఉపాధి హామి సిబ్బందికి వంద రోజుల పనిదినాలు కల్పించాలంటూ అధికారులను ఆదేశించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఇందిరమ్మ ఇండ్ల పథకంలో మంజూరయ్యే ఇంటి నమూనా నిర్మాణం చేపట్టి 40రోజుల్లో పూర్తి చేయాలన్నారు. నమూన ఇంటిని చూసి నియోజకవర్గ ప్రజలు ఇందిరమ్మ ఇండ్లపై అవగాహన పెంచుకుంటారని అన్నారు. పథకాల అమలులో నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ పీడీ నవీన్ కుమార్, ఏపీడి బాలకృష్ణ, జిల్లా విజిలెన్స్ అధికారి వేణుగోపాలరావు ఎంపీడీవో శేషగిరి శర్మ పంచాయతి ఆదినారాయణ ఎస్ఆర్పీలు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

పైలట్ గ్రామానికి రైతు భరోసా

- మిగతా గ్రామ రైతుల్లో మొదలైన ఆందోళన



నవతెలంగాణ- చండూరు

తెలంగాణ రాష్ట్రంలో నాలుగు సంక్షేమ పథకాలను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ఆదివారం రిపబ్లిక్ డే దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రారంభించిన విషయం అందరికీ విధితమే. మండలంలో 23 గ్రామపంచాయతీలు ఉండగా ఉడుతలపల్లి గ్రామపంచాయతీని పైలట్ గ్రామంగా ఎన్నుకొని చండూరు మండల ప్రత్యేక అధికారి రామకృష్ణ చేతుల మీదగా ఆదివారం రిపబ్లిక్ డేని పురస్కరించుకొని సంక్షేమ పథకాలను ప్రారంభించారు. ఉడుతలపల్లి గ్రామంలో గ్రామసభల ద్వారా రైతు భరోసా పథకం కింద 919 మంది రైతులను లబ్దిదారులుగా ఎన్నుకోబడ్డారు. లబ్దిదారులకు సోమవారం ఎకరాకు రూ.6000 చొప్పున రూ.55,14000 రైతుల ఖాతాల్లో జమ చేయబడ్డట్లు వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. ఒక గ్రామానికి రైతు భరోసా రావడంతో మిగిలిన గ్రామానికి చెందిన రైతులు అసహనం వ్యక్తం చేయడంతో పాటు.. ఆందోళన చెందుతున్నారు. మిగతా గ్రామాల రైతులకు రైతు భరోసా అందేనా? లేదా? అనే కోణంలో అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఓవైపు యాసంగి పంట సాగు మొదలు కావడంతో రైతు భరోసా కోసం మిగతా గ్రామాల రైతులు ఎదురుచూడక తప్పని పరిస్థితి మండలంలో నెలకొంది. మండల వ్యవసాయ అధికారి చందన వివరణ అడగా మండలంలో అందరి రైతులకు త్వరలోనే రైతు భరోసా అందుతుందని తెలిపారు.

లబ్దిదారులకు వెంటనే ఇండ్లు స్వాధీన పరచాలి

నవతెలంగాణ-క్లాక్‌టవర్



నల్గొండ పట్టణంలో నిర్మించిన 552 ఇండ్లను లాటరీ ద్వారా ఎంపిక చేసిన లబ్దిదారులకు వెంటనే స్వాధీన పరచాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎండి.సలీం డిమాండ్ చేశారు. బుధవారం దొడ్డి కొమరయ్య భవన్లో డబుల్ బెడ్ రూమ్ లబ్దిదారుల జనరల్ బాడీ సమావేశం లిడబుల్ బెడ్ రూమ్ పోరాట సాధన కమిటీ కన్వీనర్ అవుట రవీందర్ మాజీ కౌన్సిలర్. అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గత నెల 15 రోజులుగా డబుల్ బెడ్ రూమ్ పోరాట కమిటీ సాధన ఆధ్వర్యంలో . కలెక్టర్ కి ఎమ్మార్వో కి ఆర్డిఓ కి అనేక రూపాల్లో వినతి పత్రాలు ఇచ్చినప్పటి కూడా ఆందోళన చేసినప్పటికీ కూడా. అధికారులు స్పందించకపోవడం దురదృష్టకరమన్నారు. సంవత్సరాల తరబడి కిరాయిల్లో ఇళ్లల్లో నివాసముంటూ కిరాయిలు కట్టలేక ఇబ్బంది పడుతున్న పేద ప్రజలకు ,చిరు వ్యాపారులు , ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తోందన్నారు. లాటరీ ద్వారా ఎంపికైన ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆ పార్టీ పట్టణ కార్యదర్శి దండంపెల్లి సత్తయ్యలి మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ లబ్దిదారులకు వాళ్లకు ప్రొసీడింగులు ఇచ్చి వాళ్ళ ఇళ్లల్లో పంపాలని లేని పక్షంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో వారికి ఇండ్లు దక్కే విధంగా పోరాడుతామన్నారు .ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు తుమ్మల పద్మలి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు అన్నీ ఇస్తామని చెప్తున్నారు కానీ సంవత్సరం తరబడి కిరాయిల్లో ఉంటున్న మహిళలను ఆదుకోవడంలో విఫలమైందన్నారు. డబుల్ బెడ్ రూమ్ లబ్దిదారులందరికి వీళ్ళందరూ కూడా మహిళల పేర్లు ఉన్నాయి కాబట్టి ఇప్పటికైనా అధికారులు స్పందించి వాళ్లకి ఇవ్వాలని మేము డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆపార్టీ పట్టణ నాయకులు ఊట్కూరు మసూదన్ రెడ్డి ఈ కార్యక్రమంలో డబుల్ బెడ్ రూమ్ పోరాట సాధన కమిటీ కో- కన్వీనర్ గంజి నాగరాజు. వెంకటయ్య ఎస్కే లతీఫ్ సుల్తాన్ భాయ్ ఫాతిమా బేగం గౌసియా బేగం నగీన రజిని. తదితరులు పాల్గొన్నారు.

అర్హులైనవారికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అమలు చేయాలి

నవతెలంగాణ-కేతపల్లి



భూమిలేని అర్హులైన నిరుపేదలందరకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని అమలు చేయాలని కేతపల్లి సీపీఐ(ఎం) మండల కార్యదర్శి చింతపల్లి లూర్దు మారయ్య అన్నారు. బుధవారం కేతేపల్లి మండల కేంద్రంలో ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానం ఆరు గ్యారెంటీలలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద భూమిలేని పేదలకు ఇస్తున్నటువంటి 12,000 రూపాయలు ప్రతి పేదవానికి ఇవ్వాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా పక్కఇల్లు లేక ఇబ్బందులతో జీవిస్తున్నటువంటి పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కేతేపల్లి మాజీ సర్పంచ్ ఏళ్ల అశోక్ రెడ్డి శాఖ కార్యదర్శి వీరబోయిన సౌదయ బండమీది అంజయ్య జట్టంగి పిచ్చా చెరుపల్లి లింగయ్య వీరబోయిన లింగయ్య పాల్గొన్నారు.

దళితుల ఇండ్లను కూల్చడం దుర్మార్గం

- ఎమ్మార్పీఎస్, కేవీపీఎస్

నవతెలంగాణ-నిడమనూరు



అక్రమంగా దళితుల ఇండ్లను కూల్చడం దుర్మార్గమైన చర్య అని కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీను ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొజ్జ చిన్న మాదిగ ఆరోపించారు. బుధవారం మండల కేంద్రం లోని తహసీల్దార్ కార్యాలయం ముందు బాధితులతో కలిసి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 40 సంవత్సరాల నుండి నిడమనూరు మండల కేంద్రము లో నివాసం ఉంటూ ఇంటి పన్ను , నీటి పన్ను కరెంట్ బిల్లు , నలబై రెండు వేల రూపాయలు డిడి నిడమనూరు మండల తహశీల్దార్ గారి పేరు మీద తీయించి జిఓ నెంబర్ 58 , 59 ప్రకారం మీకు రెగ్యులరైజ్ చేస్తామని చెప్పి చేయకుండా తెల్లవారు జామున 6 గంటలకు రెవెన్యూ , పోలీసు యంత్రాంగం వచ్చి వారికి సమయం ఇవ్వకుండా ఇళ్ళను ధ్వంసం చేసి ఇంట్లో ఉన్న ఫర్నిచర్, సామాగ్రి , నగదు , వెండి , కంప్యూటర్లు అన్నీ ధ్వంసం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని హెచ్చరించారు. తక్షణమే ఆ కుటుంబాలకు నష్టపరిహారం మరియు ఇంటి స్థలం తో పాటు ఇళ్ళను కూడా నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న కుల ప్రజా సంఘాలను కలుపుకుని పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు ముదిగొండ వెంకటేశ్వర్లు, బొజ్జ పుల్లయ్య , చిన్న శేఖర్, కిరణ్ , శివ , వెంకటయ్య , శేఖర్ , భాను , లింగయ్య , భాస్కర్ , శ్రీను , రాములు , నరేంద్ర , అశోక్ , మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

డ్రమ్‌సీడర్, వెదజల్లే పద్ధతులతో అధిక దిగుబడి



● కేవీకే గడ్డిపల్లి శాస్త్రవేత్త డి.నరేష్

నవతెలంగాణ-సూర్యాపేట రూరల్

వరిలో డ్రం సీడర్, వెదజల్లే పద్ధతులతో అధిక దిగబడులు పొందవచ్చని కేవికే గడ్డిపల్లి శాస్త్రవేత్తలు డి.నరేష్ తెలిపారు. బుధవారం మండలంలోని కుసుమవారి గూడెంలో ఐసిఎఆర్ భారతీయ వరి పరిశోధన సంస్థ, రాజేంద్ర నగర్ ఆధ్వర్యంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సీఎస్ఆర్ ఫండ్ సహకారంతో నేరుగా విత్తే పద్ధతి వరి సాగుపై చేసే రైతులకు వరిలో డ్రంసీడర్, వెదజల్లే పద్ధతుల వరిలో డ్రోన్ ద్వారా కలుపు మందు పిచికారిపై శిక్షణ కల్పించారు. అదేవిధంగా చీడ పీడల సమస్య, నీటి యజమాన్య పద్ధతులు, కలుపు యాజమాన్య పద్ధతులును రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కేవికే శాస్త్రవేత్తలు డి.నరేష్, ఎ.కిరణ్, భారతీయ వరి పరిశోధన సంస్థ, రీసెర్చ్ అసోసియేట్ ఎస్. కవి రాజు వ్యవసాయ విద్యార్థులు రైతులు లింగారెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, సైదులు, వెంకట్ రెడ్డి, నర్సిరెడ్డి పాల్గొన్నారు.

నవతెలంగాణ సమగ్ర తెలుగు దినపత్రిక

సూర్యాపేట

2

గురువారం | జనవరి 30, 2025 | www.navatelangana.com

పీఏసీఎస్ కేంద్రాల్లో అందుబాటులో యూరియా



నవతెలంగాణ-చివ్వెంల

మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలలో రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉన్నట్లు మండల వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు తెలిపారు. మండల కేంద్రంలోని పీఏసీఎస్ బ్యాంక్‌లో బుధవారం యూరియా నిల్వలను తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మండలంలోని 5 పీఏసీఎస్ కేంద్రాలైన వట్టి ఖమ్మం పహాడ్, తిరుమలగిరి, చందుపట్ల, చివ్వేంల కేంద్రాల్లో 40 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని వెల్లడించారు. మండల రైతులు యూరియాను సీజన్ మొత్తానికి ఒకేసారి కొనుగోలు చేయకుండా యూరియా వేసే సమయంలో విడతల వారిగా కొనుగోలు చేయాలని సూచించారు. యాసంగి సీజన్‌కు సరిపడా యూరియా అందుబాటులో ఉందని, కావున రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పారు. కార్యక్రమంలో బ్యాంక్ సిబ్బంది రామకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.









సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీలో జిల్లా నుండి నలుగురికి చోటు

నవ తెలంగాణ-సూర్యాపేట

సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీలో జిల్లా నుండి నలుగురికి చోటు దక్కింది. సంగారెడ్డిలో జరిగిన తెలంగాణ రాష్ట్ర 4వ మహా సభలో ఈ మేరకు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలుగా మల్లు లక్ష్మీ మూడవ సారి ఎన్నికయ్యారు. రాష్ట్ర కమిటీ సభ్యులుగా మల్లు నాగార్జున రెడ్డిలు మూడవ సారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అదేవిధంగా కొత్తగా నెమ్మది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరి రావులను రాష్ట్ర కమిటీ సభ్యులుగా ప్రతినిధులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సుదీర్ఘ కాలంగా సీపీఐ(ఎం)లో వారు చేసిన పోరాటాలు, నిర్వహించిన ప్రజా ఉద్యమాలను గుర్తించి జిల్లా నుండి నలుగురిని రాష్ట్ర కమిటి లోకి తీసుకోవడం పట్ల జిల్లాలో పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జిల్లాలో ఉద్యమాలు నిర్వహిస్తూ ప్రజల్ని చైతన్యం చేస్తామని పేర్కొన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ సత్తా చాటే విధంగా కృషి చేస్తామని వారు స్పష్టం చేశారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

నవతెలంగాణ-చింతలపాలెం

మండల పరిధిలోని రేబల్లె గ్రామంలో మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి సహకారంతో ఎన్ఆర్ఈజీఎస్ ఫండ్స్ 7 లక్షల రూపాయలతో సీసీ రోడ్ల శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించడమైనదని కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ గోపి, గ్రామశాఖ అధ్యక్షుడు బత్తుల సైదిరెడ్డి, హుజూర్నగర్ ఎన్ఎస్ యువ అధ్యక్షుడు గడ్డం రాజశేఖర్ రెడ్డి, గ్రామపంచాయతీ కార్యదర్శి నర్రా కపిల్, మాజీ ఎంపీటీసీ అంజయ్య, శంకరాచారి, దేశినేని రామారావు, సంగు సైది హుస్సేన్, బత్తుల వెంకటేశ్వర రెడ్డి, బుర్రి కొండల్ రెడ్డి, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

నెమ్మాది రాజకీయ ప్రస్థానం

నవతెలంగాణ-సూర్యాపేట

సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులుగా నెమ్మాది వేంకటేశ్వర్లు ఏక గ్రీవంగా ఎన్నికయ్యారు. సంగారెడ్డిలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలో నెమ్మాదిని రాష్ట్ర కమిటీ సభ్యులుగా ప్రతినిధులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సుదీర్ఘ కాలంగా జిల్లాలో సీపీఐ(ఎం) నాయకులుగా ఆయన చేసిన పోరాటాలు నిర్వహించిన ప్రజా ఉద్యమాలను గుర్తించి ఆయన్ని రాష్ట్ర కమిటీలోకి తీసుకోవడం పట్ల జిల్లాలో పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.. పెన్ పహాడ్ మండలంలోని భక్తాళ్ళపురం గ్రామంలో ఒక నిరుపేద దళిత కుటుంబంలో పుట్టి ఉన్నత చదువులు చదివి ఉద్యోగ అవకాశాలు ఉన్నప్పటికీ సమాజ మార్పు కోసం వామ పక్ష భావాలకు ఆకర్షతుడయ్యాడు. కామ్రేడ్ మల్లు వెంకట నర్సింహ రెడ్డి ఆదేశాను సారం సీపీఐ(ఎం)లో 1999లో పూర్తీ కాలం కార్యకర్తగా సూర్యాపేటకు వచ్చారు. అప్పటి ఉమ్మడి తాలుక కార్యదర్శి గా పని చేసిన దనియాకుల గురవయ్యని 1999 ఫిబ్రవరి 11 న శత్రువులు హతమార్చిన తర్వాత పెన్ పహాడ్ మండల పార్టీని నిలబెట్టే కార్యకర్తగా నెమ్మాదిని గుర్తించి మల్లు వెంకట నర్సింహ రెడ్డి పూర్తీ కాలం కార్య కర్తగా సూర్యాపేటకు రప్పించడం జరిగింది. నాటి నుండి ఈ రోజు వరకు పెన్ పహాడ్ మండల కార్యదర్శిగా, సూర్యాపేట డివిజన్ కార్యదర్శిగా మూడు పర్యాయాలు సుమారు 11 సవంత్సరాలు పని చేసి చేశారు. సూర్యాపేట పట్టణంలో సుందరయ్య నగర్‌లో 72, 73 సర్వే నెంబర్‌లో 18 ఎకరాల ప్రభుత్వ భూమిలో జెండాలు పాతి అనేక నిర్బంధాలు ఎదుర్కొని 320 మంది నిరుపేదలకు పట్టాలు ఇప్పించే దానిలో నెమ్మాది ముందు వరుసలో వున్నారు. ఉమ్మడి నల్లగొండ సీపీఐ(ఎం) జిల్లా కమిటి సభ్యునిగా పని చేస్తూ వచ్చారు. తన వంతు గ్రామం నుండి సర్పంచ్‌గా పోటీ చేసి జిల్లాలో అత్యధిక మెజార్టీతో గెలిచారు. 2014లో జిల్లా ఏర్పడిన తర్వాత సీఐటీయూ జిల్లా కార్యదర్శిగా, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులుగా పని చేస్తూ వచ్చారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శిగా బాధ్యతలు తీసుకున్న తరువాత జిల్లాల్లో స్కీం వర్కర్ల సమస్యలపై, ఔట్ సోర్సింగ్ కాంట్రాక్టు ఉద్యోగులను ఐక్యం చేసి పోరాటాలు చేశారు. హమాలీ, మున్సిపల్, గ్రామ పంచాయితీ వర్కర్స్, ఆశ, అంగనీ వాడి, స్కీం వర్కర్ల సమస్యలపై నిరంతరం పోరాటాలు చేశారు. ఈ సందర్భంగానే మూడు ఏండ్ల కొక సారి జరిగే రాష్ట్ర మహ సభలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పలు రాజకీయ, సామాజిక సంఘాల నేతలు నెమ్మాదికి శుభాకాంక్షలు తెలియజేశారు.

సీపీఐ(ఎం) నిర్మాణానికి ప్రత్యేక కార్యాచరణ: నెమ్మాది

రానున్న కాలంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేస్తానని నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఎన్నికైన సందర్భంగా సోమవారం స్థానిక యంవిఎన్ భవన్‌లో ఆయన విలేఖరులతో మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక కర్షక వ్యతి రేక విధానాలపై నిరంతర పోరాటాలు చేస్తామని చెప్పారు. తనను రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఎన్నిక చేసిన రాష్ట్ర కమిటికి కృతజ్ఞతలు తెలియజేశారు.

ఉపాధి హామీ ఉద్యోగుల పెండింగ్ జీతాలు ఇవ్వాలి



నవతెలంగాణ-చివ్వెంల

ఉపాధి హామీ ఉద్యోగులకు పేస్కేల్ ఇవ్వాలని, మూడు నెలల పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలని నల్ల బ్యాడ్జీలు ధరించి బుధవారం ఎంపీడీవో సంతోష్ కుమార్‌కు ఆ సంస్థ ఉద్యోగులు వినతిపత్రం ఇచ్చారు. రాష్ట్ర జేఏసీ కమిటీ పిలుపుమేరకు మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ....ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా జాబితా తయారుకు సంక్రాంతి పండుగ సెలవులు తీసుకోకుండా పని చేశామని, మాతో పని చేపించుకొని మూడు నెలలుగా జీతాలు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్ జీతాలు తక్షణమే విడుదల చేసి ప్రతి నెల ఒకటో తేదినే జీతాలు వచ్చేలా చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఉద్యోగులు జ్యోతి, ఉదయశ్రీ, విజయ్ కుమార్, సరిత తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అల్పాహారం పంపిణీ



నవతెలంగాణ-కోదాడ టౌన్

పది పరీక్షలు మార్చి 21 నుండి జరగనున్న నేపథ్యంలో ప్రత్యేక స్టడీ అవర్స్‌కు హాజరవుతున్న విద్యార్థులకు సాయంత్రం 4.30 గంటలకు అల్పాహారం అందిస్తున్నట్లు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల కోదాడ ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు డి.మార్కండేయ తెలియజేశారు. సూర్యాపేట జిల్లా శాఖ, కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతిరోజు 10వ తరగతి విద్యార్థులకు ఒక్కొక్కరికి 16 రూపాయలు చొప్పున ఖర్చు చేస్తూ పండ్లు, గుగ్గిళ్లు, బెల్లం శనగ పట్టి లాంటి బలవర్ధకమైన ఆహార పదార్థాలను అందించనున్నట్లు తెలిపారు. విద్యార్థులు ఇట్టి సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని తరగతి ఉపాధ్యాయులు చెప్పిన విధంగా ప్రణాళిక బద్ధంగా, శ్రద్ధతో చదివి తరగతులకు గైర్హాజరుకాకుండా మార్చిలో జరగనున్న పబ్లిక్ పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించాలని విద్యార్థులకు తెలియజేశారు. బుధవారం అల్పాహారంలో భాగంగా అరటి పండ్లను విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది.

2న ఏచర్ల ముత్యాలమ్మ దేవస్థానంలో బహిరంగ వేలం

నవతెలంగాణ-చివ్వెంల

మండలంలోని వల్లభాపురం (జగన్ నాయక్ తండా)లోని ఏచర్ల ముత్యాలమ్మ దేవస్థానంలో ఫిబ్రవరి 16 నుంచి 20 వరకు జాతర ఉన్నందున ఫిబ్రవరి 2న బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ బానోత్ నాగార్జున నాయక్, గౌరవ అధ్యక్షులు మొగదాల లక్ష్మణ్ గౌడ్ తెలిపారు. దేవాలయంలో జరిగిన కమిటీ సమావేశంలో వారు మాట్లాడుతూ.. బహిరంగ వేలం దేవస్థానం ఆవరణలో జరుగుతుందని అన్నారు. వేలంలో పాల్గొనే వారు ముందుగా ఆలయ కమిటీ వద్ద కొబ్బరికాయలు అమ్ముకునే హక్కు రూ.20 వేలు, లడ్డు పులిహోరకు రూ.10 వేలు, తలనీలాల సేకరణకు రూ.20 వేలు, పచ్చి కొబ్బరి చిప్పలు సేకరణ రూ.5 వేలు, తలనీలాలు తీయుటకు నాయీ బ్రాహ్మణులకు మాత్రమే రూ.10 వేలు, పూలు అమ్ముకునే హక్కు రూ.5 వేలు డిపాజిట్ చేయాలని వెల్లడించారు. వేలం పాటలో పాడిన వారు అదే రోజు సగం డబ్బులు చెల్లించాలని మిగతావి ఫిబ్రవరి 5 న చెల్లించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో తేజావత్ బాలాజీ, సింగారపు సైదులు, మర్రిప్రగడ సైదులు, మాధ గుర్వమ్మ పాల్గొన్నారు.

అంగన్వాడీ చిన్నారులకు కుర్చీలు అందజేత



నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం క్లబ్ సభ్యులు (దాత)శ్రీ సాయి శ్రీనివాస జ్యువెలరీ యజమాని లయన్ మాచర్ల నాగచారి కుమారుడు విశ్వతేజ జన్మదిన సందర్భంగా బీసీ కాలనీ అంగన్వాడీ కేంద్రంలోని 20 మంది విద్యార్థులకు 20 కుర్చీలు అందజేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షుడు జలగం రామచంద్రయ్య గౌడ్ మాట్లాడుతూ ఎటువంటి ప్రతిఫలం ఆశించకుండా స్వచ్ఛందంగా సేవలు చేస్తూ, కార్యక్రమాలు నిర్వహిస్తూ సామాజిక సేవకులుగా పనిచేసేదే లయన్స్ క్లబ్ అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సావాని సోమేష్, సెక్రెటరీ గణేష్, కోశాధికారి డా.రమేష్ మరియు ఇమ్మడి వెంకటేశ్వర్లు, కందుకూరి లక్ష్మయ్య, సుందర్, లక్ష్మణ్, శ్రీనివాస్, అయిత శ్రీనివాస్, ఐసిడిఎస్ సూపర్వైజర్ మంగ పాల్గొన్నారు.

ఎంజేఎఫ్ మండల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-చిలుకూరు

మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ప్రతి ఒక్కరూ పనిచేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి వడ్డేపల్లి కోటేష్ మాదిగ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని హైస్కూల్ ఆవరణలో జరిగిన ఎంజెఎఫ్ చిలుకూరు మండల కమిటీ ఎన్నిక సందర్భంగా ముఖ్యఅతిథిగా వచ్చిన సందర్భంగా ఆయన మాట్లాడారు. అనంతరం చిలుకూరు మండలం ఎంజెఎఫ్ అధ్యక్షులుగా సిద్దెల శ్రీను మన తెలంగాణ ప్రధాన కార్యదర్శిగా కంపాటి గురవయ్య వార్త మండల ఉపాధ్యక్షులుగా మల్లెపంగు చిరంజీవి సూర్య మండల కోశాధికారిగా నూక పంగు సైదులు నవ తెలంగాణ మిగతా వాళ్ళని కార్యవర్గ సభ్యులుగా ఎన్నిక చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు సిద్దెల శ్రీను చిలుకూరు మండల ఎంఆర్పిఎస్ అధ్యక్షులు మల్లె పంగు సూరి పాల్గొన్నారు.

జాగ్రత్తలు పాటిస్తూ ప్రాణాలు కాపాడుకోవాలి



● ఎమ్మెల్యే మందుల సామేలు

నవతెలంగాణ-తిరుమలగిరి

డ్రైవర్లు జాగ్రత్తలు పాటిస్తూ ప్రాణాలు కాపాడుకోవాలని ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా బుధవారం తిరుమలగిరి మండల కేంద్రంలోని శుభమస్తు ఫంక్షన్ హాల్‌లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేందుకు ప్రాంతీయ రవాణాధికారి ఆధ్వర్యంలో జరిగిన రోడ్డు భద్రత మాస ఉత్సవాల కార్యక్రమనికి ముఖ్య అతిధులుగా విచ్చేసి మాట్లాడారు. రోడ్డు ప్రమాదాలు ఏరూపంలో వస్తాయో తెలియదని, మన ప్రాణాలకు మనమే బాధ్యత భద్రత అని, డ్రైవింగ్‌లో సరిగా నైపుణ్యం లేకపోవడం, రోడ్డు భద్రత జాగ్రత్తలు పాటించకపోవడం, అవగాహన లేకపోవడం, ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. లిక్కర్ తాగి వాహనాలు నడపవద్దని, ఫోన్లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయవద్దని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు పోలీసు అధికారులు మండల విద్యాధికారి శాంతయ్య, హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు దామర శ్రీనివాస్, ఫాతిమా స్కూల్ ప్రిన్సిపల్ ఆంటోనీ మరియు వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

కుల దురహంకార హత్య నిందితులను శిక్షించాలి



● కేవీపీఎస్, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శులు కోట గోపి, నెమ్మాది వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-సూర్యాపేట

పట్టణంలోని మామిళ్లగడ్డలో నివాసముంటున్న మాల సామాజిక వర్గానికి చెందిన వడ్లకొండ కృష్ణ అలియాస్ బంటి పిల్లలమర్రికి చెందిన గౌడ సామాజిక వర్గానికి చెందిన భార్గవిని ప్రేమించి కులాంతర వివాహం చేసుకోవడంతో ఓర్వలేక కుల దురహంకారంతో బంటీని హత్య చేశారని నిందితులను కఠినంగా శిక్షించాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. బుధవారం మృతుడు బంటి నివాసంలో ఆతని భార్య భార్గవిని వారు పరామర్శించి ఘటనకు సంబంధించి వివరాలను తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ కులాలు వేరైనా కలిసి జీవించాలని, కుల అంతరాలు తొలగిపోవాలని, ప్రేమించి పెళ్లి చేసుకుంటే కులం పేరుతో ఇలా హత్యలకు పాల్పడడం దుర్మార్గం అన్నారు. ప్రేమించి పెళ్లి చేసుకున్న వారిపై కక్ష పెంచుకున్న భార్గవి నాయనమ్మ, అన్నలు కక్షపూరితంగానే తక్కువ కులానికి చెందిన వ్యక్తిని పెళ్లి చేసుకుందని కుట్ర చేసి బైరు మహేష్‌కు సుఫారి ఇచ్చి బంటిని పిలిపించి హత్యకు పాల్పడ్డారని ఆరోపించారు. బంటిని హత్య చేశాక వారు పైశాచిక ఆనందం పొందుతూ కోట్ల నవీన్, కృష్ణ హత్యకు పాల్పడిన మరికొంతమంది కలిసి పాత సూర్యాపేటలో ఉన్న నాయనమ్మకు మృతదేహాన్ని చూపించి వారి క్రూరత్వాన్ని నిరూపించుకున్నారని మండిపడ్డారు. గతంలో మిర్యాలగూడలో ప్రణయ్, నేడు సూర్యాపేటలో బంటి ఈ రకంగా కుల దురహంకార హత్యలకు గురయ్యారని ఆవేదన వ్యక్తంచేశారు. పోలీసులు నిష్పక్షపాతంగా విచారణ జరిపి దోషులకు శిక్ష పడే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ హత్యలో భార్గవి కుటుంబ సభ్యులే కాకుండా మరికొందరి ప్రమేయం కూడా ఉండవచ్చని అనుమానం వ్యక్తం చేశారు. బంటి కుటుంబానికి న్యాయం జరిగే వరకూ కేవీపీఎస్ ఆధ్వర్యంలో అన్ని దళిత సామాజిక ప్రజా సంఘాలను కలుపుకొని ఐక్యంగా పోరాటాలు ఉధృతం చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు, కేవీపీఎస్‌జిల్లా అధ్యక్షులు మర్రి నాగేశ్వరరావు, జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి వీరబోయిన రవి, కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి టేకుల సుధాకర్, జిల్లా నాయకులు శ్రీరాములు, నందిపాటి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

'క్షయ నివారణ మరింత సులభం'



నవతెలంగాణ-హుజూర్‌నగర్

రోజువారి మందులతో క్షయ వ్యాధిని మరింత సులభంగా తగ్గించవచ్చని డిప్యూటీ డీఎంహెచ్ఓ జయ మనోరీ అన్నారు. బుధవారం హుజూర్నగర్ గోవిందాపురంలో నిర్వహించిన నిక్షయ్ శివర్ కార్యక్రమంలో భాగంగా క్షయ నిర్ధారణ పరీక్షల శిబిరంలో మాట్లాడుతూ రెండు వారాలకు మించి దగ్గు ఉన్న రాత్రివేళలో జ్వరం, బరువు తగ్గటం, కళ్లలో రక్త జీరలు కనపడినట్లయితే క్షయ వ్యాధిగా అనుమానించి వెంటనే పరీక్ష చేయించుకోవాలని, క్షయవ్యాధి నిర్ధారణ అయినట్టయితే రోగికి ఉచితంగా మందులు అందించడం జరుగుతుందన్నారు. చికిత్స కాలంలో రోగి పోషకాహార నిమిత్తం సొంత ఖర్చులతో నిక్షయ్ మిత్ర స్థానిక హెల్త్ అసిస్టెంట్ రామకృష్ణ రూ.800 విలువ గల కీట్‌ను చికిత్స పూర్తయ్యే వరకు అందించనునట్లు తెలియజేశారు. ఒక క్షయ రోగి నిర్లక్ష్యంగా వ్యవహరించి నట్లయితే సంవత్సరానికి ఆ ప్రాంతంలో 12 నుంచి 15 మందికి వ్యాధిని వ్యాప్తి చేసే అవకాశం ఉన్నందున ప్రజలు సమీప ఆశా కార్యకర్తలకు సమాచారం అందించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలోఎన్‌హెచ్ఎం ప్రోగ్రాం అధికారి ఉమా, మెడికల్ ఆఫీసర్ వేణుగోపాల్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు పద్మ, సుమిత్ర, కౌన్సిలర్ సౌజన్య, పీహెచ్ఎన్ నూర్జహాన్, సూపర్ వైజర్ పద్మ, ఎల్టీ రమేష్,హెల్త్ అసిస్టెంట్లు ఇందిరాల రామకృష్ణ, శ్రీనివాస్, లక్ష్మి, వరలక్ష్మి, వెంకన్న మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

పశువుల ఆరోగ్యమే మన ఆరోగ్యం



● పశువైద్య, పశుసంవర్ధక జిల్లా జాయింట్ డైరెక్టర్ డి.శ్రీనివాసరావు

నవతెలంగాణ కోదాడ టౌన్

పశువుల ఆరోగ్యమే మన ఆరోగ్యమని పశువైద్య పశు సంవర్ధక జిల్లా జాయింట్ డైరెక్టర్ డి.శ్రీనివాసరావు అన్నారు. బుధవారం స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జంతు సంక్షేమ వారోత్సవాలు పశుసంవర్ధక కార్యక్రమాలపై అవగాహన ర్యాలీ పాఠశాల నుండి మున్సిపాలిటీ వరకు నిర్వహించారు. అనంతరం పాఠశాలలో నిర్వహించిన అవగాహనా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రకృతి పర్యావరణంలో పశువులు కూడా ఒక భాగమని, మనుషుల మాదిరిగానే వాటికి కొన్ని హక్కులు ఉన్నాయన్నారు. జంతువుల పట్ల ప్రేమను కలిగి ఉండాలని విద్యార్థులకు సూచించారు. కెమికల్స్ తో కూడిన కలుషిత ఆహారం పశువులకు ఇవ్వకూడదని చెప్పారు. పశువుల పోషణ అంశంపై వ్యాచారచన పోటీలో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి ప్రధాన ఉపాధ్యాయులు డి.మార్కండేయ, ఉపాధ్యాయులు బడుగుల సైదులు, ముక్తర్, వీర బ్రహ్మాచారి, నరసమ్మ బాలస్వామి, చిలుకూరు, కోదాడ మండల పశు సంవర్ధక శాఖ సిబ్బంది అయిపోయింది ఏడి, పెంటయ్య, డాక్టర్ రవి, డాక్టర్ వీరారెడ్డి, డాక్టర్ శ్రీనివాసరావు, డాక్టర్ మధు. డాక్టర్ సురేంద్ర,, చిరంజీవి, పో టు వెంకటేశ్వర్లు, శేషగిరి పాల్గొన్నారు.

గ్రామంలో మద్యాన్ని నిషేధించాలని ర్యాలీ



నవతెలంగాణ-ఆత్మకూర్ ఎస్

మద్యం కారణంగా పచ్చని పల్లెల్లో పేదల ప్రాణాలు కోల్పోతున్నారని ఏనుబాముల గ్రామంలో మద్యం నిషేధం చేపట్టాలని, బెల్ట్ షాపులు బంద్ చేయాలని బుధవారం ర్యాలీ నిర్వహించారు. గ్రామం లో ప్రతి నెల ఏదో ఒక అనారోగ్యం కారణంగా మృత్యు వాత పడుతున్నారని యూత్ నాయకుడు తగుళ్ల జనార్ధన్ యాదవ్ అన్నారు. మద్య నిషేధం అమలు చేయాలంటూ ఈ నెల 9న గ్రామంలో అఖిల పక్షాల ఆద్వర్యం లో సమావేశం ఏర్పాటు చేసి తీర్మాణించినట్లు తెలిపారు. బెల్ట్ షాపుల వారి కోరిక మేరకు ఈ నెల 31 వరకు గడువు ఇచ్చినట్లు తెలిపారు. ఫిబ్రవరి 1 నుండి గ్రామంలో బెల్ట్ షాపులు బంద్ చేయడమే కాక గ్రామంలో సంపూర్ణ మద్యపాన నిషేధం అమలు చేయనున్నట్లు తెలిపారు. గ్రామంలో మద్య నిషేధ ఉద్యమానికి మండల సామాజిక సేవా జేఏసీ సంఘీభావం తెలిపింది. గ్రామంలో నిర్వహించిన ర్యాలీ లో జేఏసీ చైర్మన్ భూపతి రాములు మాట్లాడారు. మద్యం మహమ్మారి కారణంగా గ్రామాల్లో శాంతి భద్రతలకు ఆటంకం ఏర్పడి ఘర్షణ లు పెరుగుతున్నాయన్నారు. ఈ ర్యాలీ కార్యక్రమంలో సీతారాములు, ఆంజనేయులు, నవీన్, సైదులు, నరేష్, శ్రీను, మహేష్, నాగరాజు, వంశి పాల్గొన్నారు.

ఫిబ్రవరి 2న బీసీ రాజకీయ యుద్ధభేరి సభ

● బీసీ రాజకీయ జేఏసీ రాష్ట్ర నేత వట్టే జానయ్య యాదవ్



నవతెలంగాణ-సూర్యాపేట

ఫిబ్రవరి 2న వరంగల్‌లో జరిగే బీసీ రాజకీయ యుద్ధ భేరి సభను విజయవంతం చేయాలని బీసీ రాజకీయ జేఏసీ రాష్ట్ర నేత వట్టే జానయ్య యాదవ్ పిలుపునిచ్చారు. బుధవారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుల గణన చేయకుండా బీసీ లకు ద్రోహం చేస్తున్నారని విమర్శించారు. ఎలాంటి కమిషన్ వేయకుండా ఈడబ్ల్యూయస్ అమలు చేశారని మండిపడ్డారు. బీఆర్‌యస్ హయాంలో బీసీ లకు ఉన్న రిజర్వేషన్‌ను 33 శాతాన్ని 20 శాతానికి కుదించారని పేర్కొన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వస్తే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ దాన్ని విస్మరించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీ రాజకీయ యుద్ధ భేరి సభ విజయవంతం చేయాలన్నారు. ఈ సభకు లాలు ప్రసాద్ యాదవ్ కూతురు, అఖిలేష్ యాదవ్ సోదరుడు, సియం స్టాలిన్ పార్టీకి చెందిన రాజ్యసభ సభ్యుడు విల్సన్, సినీ నటుడు సుమన్ తదితర అగ్ర నాయకులు, ప్రముఖులు హాజరవుతారని వివరించారు. పార్టీలకు అతీతంగా బీసీలు అంతా ఏకం కావాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలను విడుదల చేయాలి



నవతెలంగాణ-ఆత్మకూరు ఎస్

3 నెలలగా పెండింగులో ఉన్న వేతనాలను విడుదల చేయాలని బుదవారం ఉపాధి హామి ఉద్యోగులు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో హసింకి వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలలో విజయవంతానికి కృషి చేశామని వేతనాలు పడక పోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ ఈశ్వర్, సిఓ మల్లికార్జున్, సాంకేతిక సహాయకులు రాంబాబు, విజయ్, రాము, అఖిల, ఫీల్డ్ అసిస్టెంట్లు లింగనాయక్, శేఖర్, అంజమ్మ యల్లమ్మ చంద్రకళ పాల్గొన్నారు.

లిఫ్ట్ బాధిత రైతులతో ఆర్డీవో సమావేశం



నవతెలంగాణ-చింతలపాలెం

కొత్తగా నిర్మించబోయే ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ ఎత్తిపోతల పథకం పైప్ లైన్ ద్వారా నష్టపోయే చింతలపాలెం బాధిత రైతులతో బుధవారం మండల కేంద్రంలో ఆర్డీఓ శ్రీనివాసులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు వట్టేపు సైదులు మాట్లాడుతూ రైతులు 90 శాతం మంది లిఫ్ట్‌కి పూర్తిగా వ్యతిరేకంగా ఉన్నారని, ఎకరానికి రూ.60 లక్షలు నష్టపరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం బాధిత రైతులు తమ పొలంను ఈ లిఫ్ట్‌కు ఇవ్వమని, తమ అభ్యంతరాలను తెలపగా, వాటిని పై అధికారుల దృష్టికి తీసుకెళ్తామని ఆర్డీవో శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సురేందర్ రెడ్డి, ఆర్ఐ వాసు దేవరావు, సిపిఎం మండల కార్యదర్శి కందుల సుందర్మలేశ్వర్ రెడ్డి, శాఖ కార్యదర్శి జంగాల పుల్లయ్య, ఎస్ వెంకన్న రైతులు శ్రీనివాస్ రెడ్డి, అంకిరెడ్డి, లక్ష్మారెడ్డి, కోటయ్య, సైదా, లాలయ్య, సంజీవరెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ



నవతెలంగాణ-చింతలపాలెం

మండల పరిధిలోని దొండపాడు గ్రామం జెడ్పీ హైస్కూల్‌లో పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను మోర్తాల నాగిరెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు ప్రతి ఒక్కరికి స్టడీ మెటీరియల్ అందీయటమే మా లక్ష్యమని, విద్యార్థులకు మంచి మార్కులు రావాలని మా ఉద్దేశమని అన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
గురువారం | జనవరి 30, 2025 | www.navatelangana.com

బ్రహ్మోత్సవాల ఏర్పాటుపై సమీక్షా సమావేశం

నవతెలంగాణ-బీబీనగర్



మండలపరిధిలోని మహదేవపూర్ గ్రామంలో గల శ్రీ వేణుగోపాలస్వామి, ఉమా మహేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు సందర్భంగా బుధవారం తహసీల్దార్ శ్రీధర్, ఆలయ కమిటీ చైర్మెన్ కవాడపు శివారెడ్డి ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సంవత్సరం జరగబోయే శివరాత్రి ఉత్సవాలు 25 ఫిబ్రవరి 2025 నుండి 28 ఫిబ్రవరి 2025 వరకు జరుగుతాయన్నారు..భక్తులకు ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఈ సమావేశంలో ఆలయ ఈవో రుద్ర వెంకటేశం, ధర్మకర్తలు దండం ప్రభాకర్, కందాడి రవణమ్మ, జస్వంత్‌సింగ్, రవీందర్, గాండ్ల నాగేష్, కొండల్, ఆలయ మాజీ చైర్మెన్ శ్రీనివాస్, కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు గాండ్ల రమేష్, నాయకులు స్వామిరెడ్డి భూపాల్‌రెడ్డి,ప్రతాపరెడ్డి ,వెంకటేశ్, అంజనేయులు,కృష్ణ, భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎక్సైజ్ జిల్లా సూపరింటెండెంట్ సైదులుకు సన్మానం

నవతెలంగాణ-ఆలేరుటౌన్



జన హక్కుల పోరాట సమితి (మోకుదెబ్బ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆలేరు మండలకేంద్రంలో బుధవారం ఎక్సైజ్, ప్రొహిబిషన్ కార్యాలయంలో జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ సైదులు, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ టి.దీపిక, ఎస్సై నాగమణిలను ఆ సంఘం సభ్యులు శాలువా,పూలమాలలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎం.యాకయ్య, వెంకటేష్, సత్యనారాయణ, శ్రీశైలం, లక్ష్మణ్, సిద్ధయ్య, భిక్షపతి, వీరస్వామి, ఉప్పలయ్య రాజశేఖర్, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్లు, ఆత్మీయ భరోసాపై విచారణ చేపట్టాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలంలో ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక ప్రక్రియ, ఆత్మీయ భరోసాపై కలెక్టర్ హనుమంతరావు విచారణ చేపట్టాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి జూకంటి పౌల్ డిమాండ్ చేశారు. ఆలేరు మండలకేంద్రంలో బుధవారం ఏసీరెడ్డి భవనంలో బొమ్మకంటి లక్ష్మీనారాయణ అధ్యక్షతన ఆ సంఘం మండల కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఉపాధి కార్మికులను భరోసాగా ఉండేందుకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ప్రవేశపెట్టిందన్నారు. పథకాలను అధికారులు కాంగ్రెస్కు చెందిన నేతల పాలు చేస్తున్నారని విమర్శించారు. కలెక్టర్ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా



పథకాలలో జరిగిన అవకతోకలపై విచారణ జరిపి, పూర్తిస్థాయిలో గ్రామాలలో కడు నిరుపేదలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ప్రతి గ్రామాన్ని మరలా సర్వే చేయాలని, గతంలో పట్టణంలో ఉన్నవారికి ఇండ్లు ఇవ్వడం జరిగిం దన్నారు.దీనికి సంబంధించిన అధికారి ప్రసాద్ సరైన సమయంలో ఎంక్వయిరీ చేయలేదని,అన్ని ఉన్నవారికి ఇండ్లు, రేషన్ కార్డులు వచ్చాయన్నారు.ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ గ్యార అశోక్, వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సభ్యులు గ్యార భాస్కర్ ,పొన్నం లక్ష్మయ్య, లాజరస్, ఇసాక్ ,లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి బియ్యం పంపిణీ

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలం కొల్లూరు గ్రామంలో ఇటీవల చనిపోయిన చిన్నబోయిన మణెమ్మ కుటుంబాన్ని టీపీసీసీ ప్రధానకార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి బుధవారం పరామర్శించారు.ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. బియ్యం పంపిణీ చేశారు. ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కొల్లూరు గ్రామశాఖ అధ్యక్షుడు జనగాం శ్రీపాల్‌రెడ్డి, లావణ్య వెంకటేష్‌యాదవ్, పి.శంకరయ్య, జి.దశరథ,డి. రంగయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

కుట్టుమిషన్ పంపిణీ


నవతెలంగాణ-ఆలేరుటౌన్

డాక్టర్ అరుట్ల కమలాదేవి రామచంద్రరెడ్డి ఫౌండేషన్ సేవా ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాద్ లింగంపల్లి వద్ద, సేవా కార్యక్రమంలో భాగంగా ఆరుట్ల ఫౌండేషన్ పర్యవేక్షకులు మమత ఆధ్వర్యంలో ఆర్.సుధకు కుట్టుమిషన్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మమత మాట్లాడుతూ 'సామాజిక బాధ్యతలో భాగంగా నిరుపేద మహిళలకు ఉపాధి అవకాశాలను కల్పించడం అరుట్ల ఫౌండేషన్ లక్ష్యమన్నారు. కుట్టు మిషన్ అందజేయడం ద్వారా ఆ కుటుంబానికి జీవనోపాధి లభిస్తుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

ఫిబ్రవరి 7న లక్ష దప్పులు, వేలగొంతుల సభ విజయవంతం కోరుతూ ప్రదర్శన

నవతెలంగాణ-ఆలేరుటౌన్

మండలంలోని కొలనుపాక గ్రామంలో బుధవారం ఎస్సీ వర్గీకరణను ప్రభుత్వం తక్షణం అమలు చేయాలని కోరుతూ ఎమ్మార్పీఎస్,ఎంఎస్పీ ఆధ్వర్యంలో ప్రదర్శన, సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షులు నల్ల చంద్రస్వామి హాజరై మాట్లాడారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 7వ తేదీన హైదరాబాదులో నిర్వహించనున్న



ఆలేరులో...

లక్షడప్పులు, వెయ్యిగొంతుల గుండెచప్పుడు మహాప్రదర్శన విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మాజీ ఎంపీపీ గంధమల్ల అశోక్, లాయర్ ఫెడరేషన్ నాయకులు గారపోశెట్టి, మోత్కూర్ ఐలయ్య, టి.మల్లేష్, శంకర్, సూర్యం, అంజి, శ్రీనివాస్, భుజంగం, గణేష్ పాల్గొన్నారు.

మోత్కూర్ : లక్షడప్పులు, వెయ్యి గొంతులు మండల అధ్యక్షునిగా ఎస్సీ, కాలనీకి చెందిన, కూరెళ్ళ లక్ష్మణ్ కుమార్‌ను, అధ్యక్షునిగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షులు చిప్పలపల్లి మల్లేష్ ఆధ్వర్యంలో ఈ ఎన్నిక నిర్వహించారు.ఈ సందర్భంగా చిప్పలపల్లి మల్లేష్ మాట్లాడుతూ ఫిబ్రవరిలో 7న, జరిగే లక్ష దప్పులు,వెయ్యిగొంతుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు సూర్యాపేట జిల్లా అధ్యక్షులు ఎర్ర అనుదీప్, వంగూరి నరేష్, కందుకూరిరవి, బాలెంల మల్లేష్, సైదులు, కూరెళ్ల ముత్తయ్య, సోమయ్య, నరసింహ, బిక్షం, నరేష్,నాగరాజు, ఎమ్మార్పీఎస్ నాయకులు కూరెల్ల వీరపెద్ద, కూరెల్ల శ్రీరాములు మెంట నాగేష్, కూరెల్ల గంగులు, కూరెళ్ళ రాములు, కూరెళ్ళ ముత్తయ్య, కూరెళ్ళ అంజయ్య, కూరెళ్ళ రోశయ్య, మెంట నర్సింహ, మెంటయాదగిరి, కూరెళ్లకుమార్, కూరెళ్ళ యాదయ్య, వడ్డేపల్లి అంజయ్య పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వేములను కలిసిన సిరిపురం గ్రామ దేవస్థానం నూతన కమిటీ

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని సిరిపురం గ్రామంలో నూతనంగా ఎన్నికైన శ్రీ పార్వతీ పరమేశ్వర దేవస్థానం నూతన కమిటీ రామన్నపేట కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, సిరిపురం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సిరిగిరెడ్డి నర్సిరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాదులో ఉన్న ఎమ్మెల్యే వేముల వీరేశంను నూతన అధ్యక్షులు రాపోలు రమేష్, పాలకవర్గ సభ్యులు సూదిని చంద్రారెడ్డి, బలుగూరి లింగస్వామి,



పబ్బు వెంకటేశం, మామిడి చందన మర్యాదపూర్వకంగా కలుసుకొని కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే కలిసిన వారిలో ప్రముఖ న్యాయవాదులు సుక్క శ్రవణ్ కుమార్, గంజి రమేష్, నకిరేకల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పున్న అమరేందర్, రైతు సంఘం నాయకులు కూనూరురమేష్, శివాలయం మాజీ చైర్మెన్ పున్న శేషాద్రి, సీతారామచంద్రస్వామి మాజీ డైరెక్టర్ పున్న వెంకటేశం, కూనూరు శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

పశుసంవర్ధక శాఖ అధికారుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

పశుసంవర్ధక శాఖ అధికారుల సంఘం (టీజీ వి ఏ ఎస్ ఎస్ ఏ)2025 సంవత్సర డైరీ క్యాలెండర్‌ను బుధవారం కలెక్టర్ హనుమంతురావు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక అధికారి డాక్టర్ వి.కృష్ణ, రాష్ట్ర టీజీ ఒక్కోశాధికారి ఎం ఉపేందర్ రెడ్డి, టీజీవో యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు సి జగన్, అసిస్టెంట్ డైరెక్టర్లు డాక్టర్ కే గోపిరెడ్డి, జిల్లా పశువైద్యుల సంఘం అధ్యక్షులు డాక్టర్ పూదోట శ్రీకాంత్, పశు వైద్యుల సంఘం రాష్ట్ర అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎం శ్రీధర్ రెడ్డి, జిల్లా పశువైద్యులు డాక్టర్ ఆర్ సి రెడ్డి, డాక్టర్ ఎం చంద్రారెడ్డి, డాక్టర్ పి చైతన్య, డాక్టర్ ఎం ప్రత్యూష, డాక్టర్ కే.గిరి, డాక్టర్ సృధ్వి, డాక్టర్ శివరామకృష్ణ, డాక్టర్ వెంకన్న, డాక్టర్ యాకోబు, డాక్టర్ నవీన్‌రెడ్డి, డాక్టర్ భాస్కర్, డాక్టర్ ప్రగతి పాల్గొన్నారు.

రాజపేట, రఘునాథపురంలో అన్నదానం

రాజపేట: మండలకేంద్రంలోని శ్రీ రామకృష్ణసాయి మందిరం వద్ద బుధవారం అమావాస్య సందర్భంగా పెద్దల జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. రాజపేట మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.మొదటగా ఆలయంలో ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ఆర్యవైశ్యులు ప్రత్యేక పూజలు చేశారు.మండలంలోని రఘునాథపురం గ్రామంలో ఆర్యవైశ్య సంఘ భవనం వద్ద రఘునాథపురం పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షులు ఉప్పల సిద్ధి లింగం పర్యవేక్షణలో యాదగిరిగుట్టకు చెందిన ఇమ్మడి శ్రీనివాసులు తన తల్లిదండ్రులు ఇమ్మడి గండెమ్మ చంద్రయ్య, భార్య లతల జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్త వెంకటేశం, పొద్దుటూరి మహేష్, మార్త జగదీశ్వర్, ఉప్పల శ్రీనివాసులు, పెద్ది సంతోష్ బెజుగం శ్రీనివాసులు పుల్లూరు శ్రీనివాసులు, నాల్ల శేఖర్, బెజగం చంద్రశేఖర్, పులిగిల్ల శ్రీనివాసులు, నంగునూరి రాజేశ్వర్, ఉమ్మడి శ్రీనివాసులు, ఇమ్మడి నర్సింహులు, నంగునూరు రాజు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులుగా ఎండి. జహంగీర్

- రాష్ట్ర కమిటీ సభ్యులుగా కొండమడుగు నర్సింహ, బట్టుపల్లి అనురాధ ఎన్నిక

నవతెలంగాణ-భువనగిరి

సంగారెడ్డి పట్టణంలో ఈనెల 25 నుండి 28వ తేదీ వరకు నిర్వహించిన సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులుగా యండి.జహంగీర్, రాష్ట్ర కమిటీ సభ్యులుగా కొండమడుగు నర్సింహ బట్టుపల్లి అనురాధ ఎన్నికైనట్లు జహంగీర్ బుధవారం తెలియజేశారు.నాలుగు రోజులపాటు అత్యంత జయప్రదంగా రాష్ట్ర మహాసభలు జరిగాయన్నారు.తెలంగాణ రాష్ట్రంలో రానున్న కాలంలో ఆర్థిక, సామాజిక సమస్యలతో పాటు కేంద్రంలోని మతోన్మాద బీజేపీ అనుసరిస్తున్న మనువాద, మతోన్మాద విధానాలతో పాటు కార్పొరేట్, ప్రయివేటీకరణ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు ఉధృతం చేయాలని నిర్ణయాలు తీసుకున్నామని తెలియజేశారు.రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు







ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై 55 రకాల తీర్మాణాలను చేసి వాటి అమలు కోసం పోరాటాలు కొనసాగిస్తామని తెలిపారు.ప్రధానంగా యాదాద్రి భువనగిరి జిల్లాలోని బస్వాపురం ప్రాజెక్టుతో పాటు ఇతర ప్రాజెక్టులపూర్తి కోసం నిధులు విడుదల చేయాలన్నారు.చిన్న నీటి వనరుల కోసం ఉన్న కాలువలన్నింటిని పూర్తి చేయాలన్నారు. మూసీ ప్రక్షాళన చేసి ప్రత్యామ్నాయంగా గోదావరి నదిజలాలు అందించాలని, జిల్లాలో పరిశ్రమల ద్వారా వస్తున్న కాలుష్యాన్ని నివారించాలన్నారు. అత్యంత కీలకమైన ఎయిమ్స్ హాస్పిటల్‌కు నిధులు కేటాయించి అన్ని రకాల వైద్యాన్ని అందించాలన్నారు. భూమి, కూలి, కార్మిక, కర్షక పోరాటాలను కూడా తీసుకొని మూడేండ్ల పాటు ఉద్యమి స్తామని తెలియజేశారు.సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో తీసుకోబోవు పోరాటాలకు ప్రజలందరూ రాజకీయాలకతీతంగా కలిసి రావాలని పిలుపునిచ్చారు.

మోత్కూర్ బిక్కేరు వాగుపై రూ.20 కోట్లతో హై లెవెల్ బిడ్జి నిర్మిస్తున్నాం

- రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ-మోత్కూర్

మోత్కూర్ అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో స్వయంగా మాట్లాడి ప్రత్యేక నిధులు మంజూరు చేయించనున్నట్లు రోడ్లు, భవనాల శాఖ, సినిమా ఫొటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక ఆర్యవైశ్య భవనంలో డీసీసీ ఉపాధ్యక్షుడిగా పైళ్ల సోమిరెడ్డి నియామకమైన సందర్భంగా ఆయన విలేకర్ల సమావేశంలో ఫోన్ కాల్ ద్వారా మంత్రి మాట్లాడారు. మోత్కూర్, గుండాల మధ్యలో ఉన్న బిక్కేరువాగుపై హై లెవెల్ బిడ్జి నిర్మాణానికి రూ.20 కోట్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ప్రతి మారుమూల గ్రామానికి బీటీ రోడ్డు మంజూరు చేయిస్తానన్నారు.కార్యకర్తలను విస్మరిస్తే సహించేది లేదన్నారు. డీసీసీ ఉపాధ్యక్షునిగా నియామకమైన సోమిరెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సోమిరెడ్డి మాట్లాడుతూ రానున్న స్థానిక ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయనున్నట్లు తెలిపారు.పార్టీ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొని అభివృద్ధికి పాటు పడనునట్లు తెలిపారు. తన నియామకానికి సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.



కాంగ్రెస్‌లో ప్రతి కార్యకర్తకు పీసీసీ అధ్యక్షుడికి ఎంత హక్కు ఉంటుందో కాంగ్రెస్ కార్యకర్తకు కూడా అదే హక్కు ఉంటుందన్నారు. అధ్యక్ష హోదాలో అందరికీ సమానమైన హక్కు ఉంటుం దన్నారు.కాంగ్రెస్ మండల అధ్యక్షులు వంగాల సత్యనారాయణ మాట్లాడుతూ ఎవరైనా పార్టీలోంచి గ్రామస్థాయి గుర్తించిన కార్యకర్తనే కాంగ్రెస్ తప్ప, ఎక్కడో నాయకుని దగ్గర కండువా కప్పుకున్నంత మాత్రాన, వారిని కాంగ్రెస్ గుర్తించా మన్నారు. గ్రామస్థాయి అధ్యక్షుడు అనుమతి పొందినప్పుడే కాంగ్రెస్ గుర్తిస్తది తప్ప, ఈ మధ్యకాలంలో మోత్కూర్ మండల, గ్రామ స్థాయి ఆమోదం లేకుండా ఎవరు చేరిన పార్టీగా మాత్రం గుర్తించా మన్నారు. కిందిస్థాయి నాయకుల మనో భావాలను దెబ్బతీసే విధంగా కాంగ్రెస్ కార్యకర్తలపై దాడి చేసి, కార్యకర్తలను కొట్టిచ్చి, కాంగ్రెస్ కార్యకర్తల మీద కేసులు పెట్టించిన వ్యక్తులను, చేర్చుకోవడం ఎట్టి పరిస్థితుల్లో కూడా మేము అంగీకరించమని తెలిపారు. రెండు మూడు రోజుల్లో జిల్లా ఉపాధ్యక్షునికి సన్మాన కార్యక్రమం ఘనంగా ఉంటుందన్నారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు పర్రెపాటి యుగంధర్, డాక్టర్ కె.వెంకటేశ్వర్లు, ఎండి సమీర్, నర్సింహా, శ్రీరాములు, వీరస్వామి, కొమరయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసేవలో ముందుండాలి

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

పదవి విరమణ పొందిన తర్వాత ప్రజాసేవలో ముందుండాలని సీపీఐ ప్రజా ప్రతినిధులను ఆ పార్టీ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు కోరారు. బుధవారం సీపీఐ కౌన్సిలర్ బబ్బూరి మౌనిక శ్రీధర్ ,కోఆప్షన్ సభ్యులు పేరబోయిన పెంటయ్య పదవికాలం ముగింపు సందర్భంగా వీడ్కోలు సన్మాన కార్యక్రమంలో యాదగిరిగుట్టలో నిర్వహించారు. సీపీఐ మండల కార్యదర్శి కల్లేపల్లి మహేందర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఇరువుర్ని పూలమాలలు, శాలువాలతో కమ్యూనిస్టు పార్టీ నాయకులు, కార్మికసంఘాలు, ప్రజాసంఘాలు పాల్గొని సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదేండ్ల కింద జరిగిన మున్సిపల్ ఎన్నికలలో గెలుపొంది సీపీఐ కౌన్సిల్ సభ్యులు ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు కౌన్సిల్‌లో మాట్లాడి సమస్యలను పరిష్కరించడంలో ముందు న్నారన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెంకృష్ణ, బండి జంగమ్మ కొల్లూరి రాజయ్య మండల కార్యదర్శి కల్లేపల్లి మహేందర్, రాజపేట మండల కార్యదర్శి చిగుళ్ల లింగం, మోటకొండూరు మండల కార్యదర్శి




గాదగాని మాణిక్యం, జిల్లా సమితి సభ్యులు బబ్బూరి శ్రీధర్, సహాయ కార్యదర్శి పేరబోయిన మహేందర్ ,పట్టణ కార్యదర్శి గోపగాని రాజు, మండల కార్యవర్గ సభ్యులు గోరేటి రాములు, పేరబోయిన బంగారు, రాయగిరి బాలకిషన్, ఆరే పుష్ప, మాటూరు మల్లయ్య, బండపల్లి నరసయ్య, మునుకుంట్ల నర్సమ్మ, రాజు, నర్సింహ, స్వామి, కిష్టయ్య, చందునాయక్ పాల్గొన్నారు.

ట్రాఫిక్‌పై అవగాహన

నవతెలంగాణ-భువనగిరి

రోడ్డు భద్రత విషయంలో విద్యార్థులు పాత్ర గణనీయంగా ఉండాలని యాదాద్రి జిల్లా భువనగిరి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ కే.వెంకటేశ్వర్లు సూచించారు. బుధవారం ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, ట్రాఫిక్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కూనూరు జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో రోడ్డు భద్రత, ట్రాఫిక్‌పై నిర్వహించిన అవగాహనా సదస్సులో ఆయన మాట్లాడారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులు రోడ్డు వాహన ప్రయాణంలో తప్పనిసరిగా హెల్మెట్లు



ధరించాలన్నారు.వాహనంలో సీటుబెల్టు పెట్టుకొని ప్రయాణించాలని తల్లిదండ్రులకు, బంధువులకు ఎప్పటికప్పుడు సూచనలు ఇవ్వాలని కోరారు.ముఖ్యంగా విద్యార్థులు రోడ్డు దాటేటప్పుడు ట్రాఫిక్ నియమనిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. హెడ్మాస్టర్ కే.సతీష్‌కుమార్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ టౌన్ చైర్మెన్ ఎల్లంకి పురుషోత్తంరెడ్డి, భువనగిరి పట్టణ రెడ్‌క్రాస్ సొసైటీ కోశాధికారి కందుల శ్రీనివాస్, డైరెక్టర్ తాళ్లపల్లి చంద్రశేఖర్, డైరెక్టర్ బండారు రవివర్ధన్, డైరెక్టర్ కుకుటపు చంద్రశేఖర్, భువనగిరి రూరల్ పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్ నితిన్,రూరల్ ఎస్సై మధు, ఉపాధ్యాయులు ఎస్.వనిత, ఎ.వెంకటేశ్వర్లు, జి.స్వామి, పి. శ్రీనివాస్, ప్రభాకర్ ,శ్రీనివాసచార్యులు, మాజీ ఎంపీటీసీ పాశం శివానంద్, చంద్రయ్య పాల్గొన్నారు.

వాగులో పడి భార్యభర్తలకు గాయాలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలం కొలనుపాక వాగు వరద ఉధృతి కారణంగా వాగులో పడి భార్యాభర్తల తీవ్ర గాయాలైన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆలేరు పట్టణంలోని ఎస్సీ కాలనీకి చెందిన సందెన రామనర్సయ్య ,లక్ష్మి ఇద్దరు భార్య భర్తలు పొచ్చన్నపేటలో లక్ష్మి వల్ల చిన్నాన్న మూడురోజుల దినంకార్యక్రమంలో పాల్గొని తిరిగి వల్ల స్వగ్రామం ఆలేరు ఎస్సీ కాలనికి తిరిగి వారి



స్కూటర్‌పై వస్తుండగా కొలనుపాక వాగు ఉధృతంగా రావడంతో భార్య భర్తలు స్కూటర్‌తో సహా వాగులో కొట్టుకుపోయారు. అక్కడ వున్నా కొంతమంది యువకులు ఆటోలో వారిని ఇంటికి చేర్చారు.108 అంబులెన్సులో జనగామ ఏరియా హాస్పిటల్లో చికిత్స కొరకు తీసుకొని వెళ్లగా రామనర్సయ్యకు ఎడమ చేయి మణికట్టు విరిగింది.లక్ష్మీకి గాయాలయ్యాయి.

ప్రజా ఉద్యమానికి స్ఫూర్తి నిచ్చిన ఎండి.జహంగీర్

నవతెలంగాణ-మోత్కూర్

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యునిగా ఎండి జహంగీర్, ఎన్నిక యాదాద్రి భువనగిరి జిల్లా సీపీఐ(ఎం) కార్యకర్తల్లో నూతనోత్సాహం, ఉద్యమస్ఫూర్తిని కలిగించిందని ఆ పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు అన్నారు.మోత్కూర్‌లో బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు.యాదాద్రి భువనగిరి జిల్లా ఏర్పాటైన తరువాత సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శిగా ఎన్నికైన ఆయన జిల్లాలో నెలకొన్న అనేక ప్రజాసమస్యలపై, ముఖ్యంగా బునాదిగాని కాల్వ, మూసీప్రక్షాళన, గోదావరిజలాల సాధన కోసం పార్టీ శ్రేణులను కదిలించి ఉద్యమాలు నిర్వహి ంచారని తెలిపారు.కార్యకర్తలకు అండగా ఉంటూ ఉత్సాహపరుస్తూ, ఉద్యమాలకు కార్యోణ్ములను చేసే ఆయన, ఉద్యమ పోరాట పటిమను గుర్తించిన కేంద్ర కమిటీ, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుని గా బాధ్యత ఇవ్వడం, జిల్లా పార్టీ శ్రేణులలో ఉత్సాహన్ని, అనందన్ని కలిగిచిందన్నారు.జిల్లా కార్యదర్శితో పాటు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులుగా ఎన్నికైన ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.



సమస్యలు పరిష్కరించాలని నిరసన

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

గుండాల మండలం సీతారాంపురం గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ మల్లేష్ సస్పెన్షన్ ఎత్తివేయాలని కోరుతూ కలెక్టరేట్ ఎదుట ఆ సంఘం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. అనంతరం డీఆర్‌డీఓ పీడీకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బబ్బురిశంకర్‌గౌడ్ మాట్లాడుతూ మూడు నెలల నుండి జీతాలు లేనప్పటికీ పై అధికారుల మౌఖిక ఆదేశాల మేరకు ఉత్తర్వులు లేకున్నా గ్రామాల్లో ప్రభుత్వం తీసుకున్న 6 గ్యారంటీల సర్వేలు నిర్వహిస్తున్నపటికీ రాజకీయ నాయకులు కొంతమంది పనిగట్టుకుని సస్పెన్షన్ చేయించడం ఎంత వరకు సమంజసమని ఆవేదన వ్యక్తం చేశారు.లబ్దిదారుల అర్జిమేరకు సర్వే నిర్వహించాం తప్ప వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాదన్నారు.ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ల రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దిరాజ్, జిల్లా జనరల్ సెక్రెటరీ బైరగోని రమేష్, కోశాధికారి జేరిపోతుల ఉపేందర్, ఉపాధ్యక్షులు బిచ్చునాయక్, జిల్లా కార్యదర్శి గుర్రంసురేష్, వివిధ మండలాల అధ్యక్షులు రవీందర్, రామస్వామి, వెంకటేష్ పాల్గొన్నారు.

31న పౌరహక్కుల దినోత్సవం

మోటకొండూరు : ఈనెల 31న మండలంలోని ఆరెగూడెం గ్రామంలో పౌరహక్కుల దినోత్సవాన్ని కలెక్టర్ ఆదేశానుసారం గ్రామ సభ నిర్వహించడం జరుగుతుందని తహసీల్దార్ శాంతిలాల్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో మూఢ నమ్మకాలు తొలగించడం, అంటరానితనం గురించి అవగాహన, మౌలికవసతులకల్పన, ప్రభుత్వపథకాలపై షెడ్యూల్ కులాల ఆవాసాలలో చర్చిస్తామన్నారు.

ఇసుక అక్రమ రవాణా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని వినతి

నవతెలంగాణ-రాజపేట

ఇసుక అక్రమ రవాణాచేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ కన్స్యూమర్ రైట్స్ ఆర్గనైజేషన్ స్టేట్ జనరల్ సెక్రెటరీ బొద్దుల నగేష్ కుమార్ మంగళవారం తహసీల్దార్ దామోదర్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేణికుంట, బేగంపేట గ్రామ శివారు రెవెన్యూ వాగుపై ఇతర గ్రామాలు, అధికారుల సహకారంతో ఇసుక అక్రమ రవాణా జరుగుతుందని ఇసుక అక్రమ రవాణా చేయడం వల్ల భూగర్భ జలాలు అడుగంటి రేణికుంట గ్రామ రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. భవిష్యత్తులో గ్రామంలో నిర్మాణాలకు, కనీస అవసరాలకు ఇసుక లేకుండా పోతుందన్నారు. ఇసుక అక్రమ రవాణా చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.స్పందించిన తహసీల్దార్ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు.

సాగునీటి ఉద్యమానికి అలసట లేదు

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండలానికి సాగునీరు వచ్చేవరకు విశ్రమి ంచేది లేదని, గొలుసు కట్టు చెరువులన్నీ కాళేశ్వరం 15వ, ప్యాకేజీ తో నిండినప్పుడే రాజపేట మండల రైతు జేఏసీకి విశ్రాంతి అని మండల కన్వీనర్ ఎర్రగోకుల జశ్వంత్ తెలిపారు. మంగళవారం రాజపేటలో రాజపేట మండల రైతు జేఏసీ ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించిన సందర్భంగా మాట్లాడారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య నిలబెట్టుకోవాలన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

మండలంలోని చిమిర్యాల గ్రామానికి చెందిన సుర్కంటి మంజుల రూ.28500 ల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును మాజీ సర్పంచ్ తుమ్మల నర్సిరెడ్డి అందజేశారు.చెక్కు మంజూరు కోసం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి ఎంతో కృషి చేశారన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యురాలు మల్లేపల్లి లలిత, పార్టీ సభ్యులు సుర్వి కిరణ్, సుర్వి కృష్ణమూర్తి,మండలోజు విశ్వనాథ, సుర్కంటినర్సిరెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.



ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలు పరిష్కరించాలని వినతి

నవతెలంగాణ-మోటకొండూరు

ఉపాధి హామీ చట్టంలో పనిచేస్తున్న సిబ్బంది ఏపీవో, టీఏలు, ఈసీ,సీఓలు, ఫీల్డ్ అసిస్టెంట్లకు మూడు నెలలుగా వేతనాలు లేక ఇబ్బందులు పడుతున్నామని వేతనాలు చెల్లించాలని కోరుతూ ఈజీఎస్ సిబ్బంది మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఇందిరకు వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఏపీఓ అరుణకుమారి,ఈసీ గోవర్ధన్, టీఏలు మంగ, చంద్రమోహన్,స్వామి,కంప్యూటర్ ఆపరేటర్లు సిద్ది మల్లేష్,అలివేలు, ఫీల్డ్అసిస్టెంట్లు రమేష్,యాకూబ్,సిద్దిరాజ్ పుష్ప, పద్మ ఉపేంద్ర, శ్రీశైలం,శేఖర్‌రెడ్డి, ఆనంద్ తదితరులు ఉన్నారు.



ఆర్థికసాయం అందజేత


నవతెలంగాణ-చౌటుప్పల్



మున్సిపాలిటీ పరిధిలోని లింగారెడ్డిగూడెం గ్రామానికి చెందిన సుర్కంటి కేశవరెడ్డి ఇటీవల అనారోగ్యానికి గుర య్యాడు. అతని చికిత్స కోసం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని రాజీవ్ స్మారక ఫౌండేషన్ ట్రస్టు చైర్మెన్ డాక్టర్ రావుల మాధవరెడ్డి సహకారంతో బుధవారం రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. కాంగ్రెస్ నాయకులు పుర్రు ముత్తయ్యకు రూ.5వేల ఆర్థికసాయం, లింగోజిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు పిల్ల మారయ్యకు రూ.15వేలను ట్రస్టు కార్యదర్శి ఎమ్.ఎ.ఖయ్యుమ్ అందజేశారు.ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు నల్ల నర్సింహా, నాయకులు సుర్కంటి వెంకట్‌రెడ్డి, కోరగోని లింగస్వామి, ఆరుట్ల యాదయ్య ఊదరి నర్సింహా, ఎర్రగోని లింగస్వామి, బండమీది ఎల్లయ్య వెంకటేశం, కల్లెం దయాకర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, శంకరయ్య పాల్గొన్నారు.

పౌష్టికాఆహారం పట్ల విద్యార్థులకు అవగాహన

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు మండల కేంద్రంలో బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇనిస్టిట్యూట్ ఆఫ్ గ్లోబల్ డెవలప్‌మెంట్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆరోగ్యకరమైన ఆహారం కోసం చిట్కాలు అనే అంశంపై విద్యార్థులకు అవ గాహనా కార్యక్రమం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా సూక్ష్మ పోషకాలు అధికంగా ఉండే ఆహారాలు, అయోడిన్ లోపం వల్ల కలిగే రుగ్మతలు, ఇతర ఆహారపు అలవాట్ల గూర్చి విద్యార్థులకు వివరించారు.విద్యార్థులకు వివిధ ఆహారపు అలవాట్లపై క్విజ్ కార్యక్రమం నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ లక్ష్మీ కాంప్లెక్స్ హెచ్‌ఎం డి.మంజుల, ఐజీడీ కోఆర్డినేటర్ ప్రవీణ్, డాక్టర్ ప్రదీప్, సత్యానంద్, ఉపాధ్యాయులు, ఆశాలు పాల్గొన్నారు.

రైతులకు అందుబాటులో పొటాషియం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలపరిధిలోని రైతులకు, పీఏసీఎస్ ఆలేరు, మండల పరిధిలోని గోలనకొండ, కొల్లూరు ఇతర గ్రామాల రైతులకు పొటాషియం అందుబాటులో ఉందని, అవసరమైన రైతులకు కొనుగోలు చేయాలని పీఏసీఎస్ సీఈఓ ఇందూరి వెంకట్‌రెడ్డి బుధవారం రైతులకు ఒక ప్రకటనలో తెలియజేశారు. 50 కేజీల బ్యాగు రూ.1500 ధర ఉందన్నారు. మండల రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

దూషించిన కేసులో ఆరు నెలలు జైలుశిక్ష

నవతెలంగాణ-గరిడేపల్లి

వ్యక్తిని దూషించిన కేసులో మండలంలోని కుతు బ్బీషాపురం గ్రామానికి చెందిన గుండా లింగయ్య అనే వ్యక్తికి బుధవారం హుజూర్నగర్ అడిషనల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి ఎస్ రోజా రమణి ఆరు నెలలు జైలు శిక్ష మూడు వేల రూపాయల జరిమానా విధించారు. కుతుబ్బీషాపురం గ్రామానికి చెందిన నకరికంటి వెంకటయ్య అనే వ్యక్తిని అదే గ్రామానికి చెందిన గుండా లింగయ్య అనే వ్యక్తి డప్పు కొట్టే విషయంలో గొడవపడి వెంకటయ్యను దూషించి దాడి చేసేందుకు ప్రయత్నించగా గరిడేపల్లి ఎస్సై చలికంటి నరేష్ వెంకటయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు గుండా లింగయ్య పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. ఈ కేసులో వెంకటయ్యను దూషించిన విషయం రుజువు కావడంతో లింగయ్యకు ఆరు నెలలు జైలు శిక్ష విధిస్తూ అదనపు జిల్లా సెషన్స్ జడ్జి ఎస్ రోజా రమణి తీర్పు వెల్లడించారు. ఈ కేసులో మంచి ప్రతిభ కనబరిచిన గరిడేపల్లి ఎస్సై చలికంటి నరేష్, కోర్టు కానిస్టేబుల్ బొడ్డుపల్లి సైదులును అధికారులు అభినందించారు.

రోడ్డు భద్రతా వారోత్సవాల పై అవగాహనా సదస్సు

నవతెలంగాణ-మోటకొండూరు



మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో బుధవారం రోజున ఎస్సై నాగుల ఉపేందర్ పోలీస్ బృందంతో కలిసి ఆటో డ్రైవర్స్ వివిధ రకాల వెహికల్స్ డ్రైవర్లకు రోడ్డు భద్రతా వారోత్సవాలపై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రతి ఒక్క డ్రైవర్స్ తప్పకుండా సీట్ బెల్ట్ ధరించాలన్నారు. హెల్మెట్ తప్పకుండా వాడాలని వెహికల్ ఫిట్‌నెస్‌తో పాటు ఇన్సూరెన్స్ తప్పక చేయిం చుకోవాలన్నారు. తమ ప్రాణాలకు తామే రక్షణ కల్పించుకున్న వారవుతారన్నారు. మద్యం తాగి వాహనాలను నడపరాదని, అన్ని నియమ నిబంధనలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, డ్రైవర్లు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓర్వలేక చిల్లర రాజకీయాలు

- ప్రభుత్వవిప్ బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-యాదగిరిగుట్ట



అభివృద్ధిని చూసి ఓర్వలేక బీఆర్ఎస్ నాయకులు చిల్లర రాజకీయాలు చేస్తున్నారని, కేటీఆర్ తనపై ఉన్న ఈ-రేస్ కేసును పక్కదోవ పట్టించడం కోసమే నల్లగొండలో దొంగ దీక్షలు చేస్తున్నారని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య విమర్శించారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు.పదేండ్లు రైతులను నట్టేటా ముంచి నల్లగొండలో రైతు దీక్ష అని చెప్పి మాజీ మంత్రి కేటీఆర్ ఇప్పుడు మొసలి కన్నీరు కార్చుతున్నాడన్నారు.మాజీ సీఎం రాజశేఖర్‌రెడ్డి ప్రారంభించిన ఉదయం సముద్రం ప్రాజెక్టును నిర్లక్ష్యం చేసిన ఘనత మీదేనన్నారు. రైతుల కోసం మంత్రులు దానిని నిర్మాణం పూర్తి చేసినందుకు రైతు ధర్నా చేస్తున్నావా అని ప్రశ్నించారు. ఎస్ఎల్బీసీ, డిండి ప్రాజెక్టును పదేండ్లుగా పట్టించుకోలేదని మండిపడ్డారు.కేటీఆర్‌పై ఉన్న ఈ రేస్‌కార్ కేసులను తప్పుదోవ పట్టించేందుకు రైతులను అడ్డుపెట్టుకొని దొంగ దీక్షలు చేపడుతున్నారని తెలిపారు.గతంలో తెలంగాణ సెంటిమెంటును అడ్డుపెట్టుకొని అధికారంలోకి వచ్చారన్నారు. పోరాటాల ఖిల్లా నల్లగొండ జిల్లాలో 12 సీట్లలో 11 సీట్లు గెలిచిన మా నాయకుల పై భూమికి జానెడు లేని వ్యక్తి మాట్లాడటం సిగ్గుచేటన్నారు. సీఎం, మంత్రులు సుమారు 27 రోజులలోనే రైతుల కోసం రూ.21వేల లక్షల కోట్లతో 25 లక్షల మందికి రుణమాఫీ చేసినందుకు రైతుదీక్ష చేస్తున్నావా ప్రశ్నించారు.నిజమైనా రైతులకు రైతుభరోసా ఇస్తుంటే రైతులతో పాటు రైతుకూలీలకు ఏడాదికి రూ.12వేలిస్తుంటే అది చూసి ఓర్వలేక రైతుధర్నా చేస్తున్నావా అని ఎద్దేవా చేశారు.గతంలో మీ అయ్యా రైతులకు ఉచిత యూరియా ఇస్తా అని చెప్పి మాట నిలపెట్టుకోలేదని,మీ అయ్యా దగ్గరకు వెళ్లి ధర్నా చేస్తావా అని ప్రశ్నించారు.సీఎం రేవంత్‌రెడ్డి ఆరు గ్యారంటీలను ఒక్కొక్కటిగా అమలుచేస్తుంటే పదేండ్లలో ఇవ్వని రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు ఇస్తుంటే ఓర్వలేక పిచ్చివేశాలు వేస్తున్నారని తెలిపారు. బీఆర్ ఎస్ నేతలు ఇలాంటి వేషాలు ఇంకా కొనసాగిస్తే ప్రజలు మిమ్మల్ని గ్రామాల్లోకి రానివ్వరన్నారు. వచ్చే స్థానిక సంస్థలలో ప్రజలు తిప్పి కొడతారని హెచ్చరించారు. మా నాయకుడు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తంకుమార్‌రెడ్డి ఉమ్మడి నల్గొండ ప్రాంత అభివృద్ధి కోసం పాటుపడుతుంటే చూసి ఓర్వలేక చిల్లర రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు.మళ్ళీ మీరు నల్లగొండకు వస్తే ప్రజలు బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

షరతుల్లేకుండా రుణమాఫీ చేయాలి

- రైతు సంఘం జిల్లా కార్యదర్శి గురజా రామచంద్రం

నవతెలంగాణ-మర్రిగూడ



రైతులకు షరతుల్లేకుండా రుణమాఫీ చేయాలని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గురజా రామచంద్రం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో అల్వాల నరసింహ అధ్యక్షతన జరిగిన మండల కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడారు.70 శాతం రైతులకు ఇంకా రుణమాఫీ కాలేదని, సాగుకు యోగ్యమైన భూములకు తక్షణమే రైతు భరోసా ఇవ్వాలని అన్నారు. రైతులకు వ్యవసాయ పరికరాలు సబ్సిడీతో ఇవ్వాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం రైతులపై తెచ్చిన మూడు నల్ల చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన ప్రతి హామీని పూర్తి చేయాలని లేని పక్షంలో రైతు సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం రైతు సంఘం మండల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా అల్వాల నరసింహ, సభ్యులుగా యాదయ్య, వెంకటయ్య ,శేఖర్ కృష్ణయ్య,పెద్దయ్య, నరసింహ, హరికృష్ణ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా కోశాధికారి బుర్ర శేఖర్,సిపిఐ మండల కార్యదర్శి ఈదుల బిక్షం రెడ్డి, మండల కార్యవర్గ సభ్యులు ఆకుల రఘుమయ్య, బొల్లం యాదయ్య, బుర్ర వెంకటయ్య, కర్నాటి శేఖర్, అయితే పాక హరికృష్ణ, మొగిలి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

రాజకీయాలకతీతంగా హాలియా మున్సిపల్ అభివృద్ధి

- ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డి

నవతెలంగాణ-నాగర్జునసాగర్



రాజకీయాల కతీతంగా హాలియా మున్సిపాలిటీని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని నాగార్జున సాగర్ ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డి అన్నారు. బుధవారం నల్గొండ జిల్లా హాలియా మున్సిపల్ కార్యాలయంలో జరిగిన పాలకవర్గ ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. హాలియా మున్సిపాలిటీలో రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి, మౌలిక వసతులు కల్పనకు కృషి చేస్తానని చెప్పారు. అనంతరం పాలకవర్గ సభ్యులను పలువురు పూలమాల శాలలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ ఎడవల్లి అనుపమ నరేందర్ రెడ్డి, వైస్ చైర్ పర్సన్ పిల్లి చంద్రకళ, కమిషనర్ రామ దుర్గారెడ్డి, మాజీ చైర్ పర్సన్ వెంపటి పార్వతమ్మ జిల్లా కార్యదర్శి కాకునూరు నారాయణ గౌడ్, కౌన్సిలర్లు చింతల చంద్రారెడ్డి, చింతల దీప్తి, నల్లబోతు వెంకటయ్య అన్నపాక శ్రీనివాస్, వర్ర వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ పై భాగానికి సాగునీరందించాలి

- రిటైర్డ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్యాంప్రసాద్‌రెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్



మండలంలోని కొన్ని గ్రామాలను కరువు ప్రాంతాలుగా ప్రకటించాలని రిటైర్డ్ శ్యాం ప్రసాద్‌రెడ్డి బుధవారం అన్నారు. రిక్కల సత్తిరెడ్డి ఫంక్షన్‌హాల్ ఎల్లగిరిలో మెట్టు సుదర్శన్‌రెడ్డి అధ్యక్షతన కరువు ప్రాంతమైన 10 గ్రామాల ప్రజలతో సమావేశం నిర్వహించారు. దాదాపు 10 గ్రామాల ప్రజలుకరువుతో ఉన్న గ్రామాలకు సాగు నీరు సాధించడమే లక్ష్యంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ శ్యాం ప్రసాద్ రెడ్డి రిటైర్డ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఇంజనీర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కట్టా భగవంతరెడ్డి తెలంగాణ జల సాధన సమితి కన్వీనర్ ముఖ్య అతిథులుగా హాజరైన ఈ సమావేశంలో రైతులు తీవ్రతరమైన ఎద్దడిలో ఉన్నామని సాగుకే కాక తాగు నీళ్ళు లేని పరిస్థితి ఉన్నదన్నారు. మాకు సాగు నీరు తీసుకువచ్చే లభ్యత గురించి అడిగారు. శ్యాంప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ రైతులను ఉద్దేశిస్తూ నేను గతంలో ఇరిగేషన్ అధికారిగా పని చేశానని, చాలా ప్రాంతంలో సర్వేలు చేసి సాగు నీరు లభ్యతలు చూపించానని తెలిపారు.ఇప్పుడు మీ అందరి కోరిక మేరకు రిటైర్డ్ ఇంజనీర్లతో సమావేశమై ఒక సర్వే నిర్వహించి లిఫ్టల ద్వారా లేదా కాలువల ద్వారా ఎక్కడి నుండి మీ ప్రాంతానికి నీళ్ళు వస్తాయో అధ్యయనం చేస్తామన్నారు.అవసరమైతే మీ తరపున ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు.

ఇనుప ముళ్ల కంచె తగిలి ద్విచక్ర వాహనదారునికి గాయాలు



నవతెలంగాణ-నాగార్జునసాగర్

రోడ్డు పక్కనే వేసిన ఇనుప ముళ్ల కంచ తగిలి ద్విచక్ర వాహనదారుడికి తీవ్ర గాయాలైన సంఘటన బుధవారం నాగార్జునసాగర్ హిల్ కాలనీలో జరిగింది. బాధితుడు రమావత్ రాజు తెలిపిన వివరాల ప్రకారం.. దేవరకొండ మండలం పోలేపల్లి గ్రామానికి చెందిన రమావత్ రాజు ఆంధ్ర ప్రాంతం మాచర్లకు వెళ్లి తిరిగి నాగార్జునసాగర్ ద్వారా దేవరకొండకు వెళ్తున్నాడు. హిల్ కాలనీలోని నేవీ వద్దకు చేరుకోగానే ప్రధాన రహదారిపై వెళ్తున్న ద్విచక్ర వాహనం రోడ్డు పై నుండి మట్టి రోడ్డు వైపుకు కొద్దిగా దిగడంతో ప్రధాన రహదారికి సమీపంలో రోడ్డు వెంబడి వేసిన ఇనుప ముళ్లకంచే కాలుకు తగలడంతో పాటు బండికి , రాజుకు చుట్టుకోవడంతో అకస్మాత్తుగా కింద పడిపోయాడు. ఈ ప్రమాదంలో ఇనుప కంచె కారణంగా చేతులకు, కాళ్లకు తీవ్ర గాయాలయ్యాయి. స్పృహ తప్పి పడిపోయిన రాజును అటుగా వెళుతున్న వాహనదారులు ముళ్లకంచెను తొలగించి 108 వాహనానికి ఫోను చేసి సాగర్ ఆస్పత్రికి తరలించారు. రాజుకు అయిన గాయాలకు 17 కుట్లు వేసినట్టుగా వైద్యులు తెలిపారు. ప్రధాన రహదారి పక్కనే నేవీ వారు ఇనుప ముళ్లకంచెను వేయడం ద్వారానే ఇటువంటి ప్రమాదాలు జరుగుతున్నాయని వేసిన ఇనుపకంచను వెంటనే తొలగించాలని కోరాడు. ప్రమాదం జరిగిన తర్వాత నేవీ సిబ్బంది తాము రోడ్డు పక్కగా వేసిన ఇనుప ముళ్ల కంచెను తొలగించడం గమనార్హం.

సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

నవతెలంగాణ-గరిడేపల్లి



మండలంలోని వెలిదండ గ్రామంలో బుధవారం సీసీ రోడ్డు నిర్మాణ పనులను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుపతి అంజన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి పెండెం శ్రీనివాస్ గౌడ్‌లు ప్రారంభించారు. ఎన్ఆర్ఈజీఎస్ సంబంధించిన ఐదు లక్షల నిధులతో పనులు ప్రారంభించినట్లు తెలిపారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో గ్రామాలలో మౌలిక సదుపాయాలను కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రేగులగడ్డ తండా మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు, తెలంగాణ మలిదశ ఉద్యమకారుల జేఏసీ కన్వీనర్ మేకల నాగేశ్వరరావు, మండల కాంగ్రెస్ కార్యదర్శి కందుల వెంకటేశ్వర్లు, చనగాని సాంబయ్య, వీసాల వెంకటేశ్వర్లు, ఎలుగురి నరసింహారావు, జంగం కోటేశ్వరరావు, సీపీఐ(ఎం) నాయకులు యానాల సోమయ్య, సిపిఐ నాయకులు మామిడి శ్రీను, ఐ ఎన్ టి సి నాయకులు వల్లపు దాస్ రాజు, చనగాని వీరప్రసాద్, లింగయ్య, గండు ఎల్లయ్య, కామల్ల పీటర్, బెల్లంకొండ రఘు, చనగాని వెంకన్న, బెల్లంకొండ రవి, తిరపయ్య, నరసింహారావు, వెంకటి, బిక్షం, బాలయ్య, నాగరాజు, రాంబాబు, శ్రీను నాగరాజు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతి

నవతెలంగాణ-మోతె

కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతి అని ఆ పార్టీ మండల అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి అన్నారు బుధవారం మండల పరిధిలోని సిరికొండ గ్రామంలో పశువుల కొట్టాలకు శంకుస్థాపన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ మండల పార్టీ అధ్యక్షులు నందిగామ కృష్టారెడ్డి కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్ రెడ్డి, మండల మాజీ కోఆప్షన్ నెంబర్ ఎస్కే జమాయిల్, మాజీ సర్పంచ్ ఎం ఉపేందర్, రామసాని వెంకట్ రెడ్డి, గోపాల్ రెడ్డి, రామ్మూర్తి, పుల్లయ్య పాల్గొన్నారు.

నివాళులర్పించిన దైద రవీందర్



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండలంలోని అక్కెనపల్లి గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యుడు మంద దశరథ(35)బుధవారం అకాల మరణం చెందారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు దైద. రవీందర్ దశరథ మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబాన్ని ఓదార్చి దహన సంస్కారాలకు రూ.5వేల ఆర్థిక సహాయం చేశారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ మాదాసు చంద్రశేఖర్ ముదిరాజ్, రాజు యాదవ్, శివశంకర్, మంద మహేష్, బాకీ యాదగిరి, పరశురాములు, నల్లారి కృష్ణ, మర్రి సత్యనారాయణ, శివశంకర్ తదితరులు ఉన్నారు.

31న సెయింట్ ఆల్ఫోన్సస్ హై స్కూల్‌లో వజ్రోత్సవ వేడుకలు

నవతెలంగాణ-క్లాక్‌టవర్



నల్లగొండ పట్టణం సెయింట్ ఆల్ఫోన్సస్ వజ్రోత్సవ వేడుకలను ఈ నెల 31న నిర్వహించనున్నట్టు పాఠశాల ప్రిన్సిపాల్ హృదయ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ వేడుకలకు రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారని చెప్పారు. బుధవారం నల్గొండ పట్టణం దేవరకొండ రోడ్డు లోని సెయింట్ ఆల్ఫోన్సస్ హై స్కూల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 1965లో పాఠశాలను స్థాపించిన నాటి నుండి నేటి వరకు 60 ఏళ్ల కాలంలో వేలాదిమంది విద్యార్థులకు విద్యను అందించడం సంతోషంగా ఉందన్నారు.వజ్రోత్సవ వేడుకలు ఈనెల 31న సాయంత్రం ఐదున్నర గంటలకు ప్రారంభమవుతాయని తెలిపారు. పూణే ప్రావిన్స్ చైర్మెన్, ప్రావిన్షియల్ సుపీరియర్ జైకో గెర్వాసిస్ అధ్యక్షత వహించే ఈ వజ్రోత్సవ వేడుకలకు శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, నల్గొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, హైకోర్టు మాజీ జడ్జి, రెరా అప్పిలేట్ ట్రిబ్యునల్ చైర్మెన్‌జస్టిస్ ఏ రాజశేఖర్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పి శరత్ చంద్ర పవార్ లు ప్రత్యేక అతిధులుగా హాజరుకానున్నారని తెలిపారు. ఈ సమావేశంలో సెయింట్ ఆల్ఫోన్సస్ ప్రైమరీ స్కూల్ ఇంచార్జి కేథరీన్,పాఠశాల రిటైర్డ్ ఉపాధ్యాయులు నర్సిరెడ్డి, జిలాని,స్వర్జన్, పాఠశాల ఉపాధ్యాయులు బాలశౌరి రెడ్డి, జయంత్ కుమార్,సుందరి, లూర్దు రెడ్డి, పాఠశాల పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు ఏచూరి భాస్కర్, ప్రధాన కార్యదర్శి నరేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

పంట నాశనం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ



గడ్డి మందు పిచికారి చేసి తన పంట పొలాన్ని నాశనం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని బాధితుడు మల్లెబోయిన మట్టయ్య డిమాండ్ చేశారు.బుధవారం ఆయన స్థానికంగా విలేకరులతో మాట్లాడుతూ మిర్యాలగూడ మండలంలోని యాద్గార్‌పల్లి గ్రామంలో సర్వేనెంబర్ 79 లో 32 గుంటల వ్యవసాయ భూమి తన తల్లి మల్లే బోయిన గురవమ్మ పేరు మీద ఉందని అట్టి భూమి తనకు వారసత్వంగా సంక్రమించిందని తెలిపారు. కాగా ఇదే గ్రామానికి చెందిన గువ్వల రామకృష్ణ అనే వ్యక్తి ఆ భూమి తనదంటూ గత కొంతకాలంగా ఇబ్బందులు గురి చేస్తున్నాడని దీంతో కోర్టులో కేసు వేయగా కోర్టు ఆదేశానుశారం పోలీస్ ప్రొటెక్షన్ తో భూమిలో వరి పంటను సాగు చేసినట్టు తెలిపారు. ఈనెల 19న సాయంత్రం వేళలో గ్రామానికి చెందిన గువ్వల రామకృష్ణ తన పొలంలో అక్రమంగా ప్రవేశించి చేతి చార్జింగ్ పంపుతో గడ్డి మందును పిచికారి చేసి తన పంట పూర్తిగా నాశనం చేశాడని తెలిపారు. తన పొలంను నాశనం చేసి ఆర్థికంగా నష్టపరిచిన రామకృష్ణ పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు రూరల్ పోలీసులు తెలిపారు.

రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించాలి

- సబ్ స్టేషన్ ఎదుట గ్రామీణ పేదల సంఘం ఆధ్వర్యంలో నిరసన

నవతెలంగాణ-చివ్వెంల



రైతులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్తును అందించాలని డిమాండ్ చేస్తూ మండలంలోని చందుపట్ల సబ్ స్టేషన్ ఎదుట గ్రామీణ పేదల సంఘం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆ సంఘం జిల్లా కార్యదర్శి కొనకంచి వీరభద్రయ్య మాట్లాడుతూ.. రైతులకు 24 గంటల విద్యుత్ అందించకుండా ఏదో కొంత సమయం విద్యుత్ అందిస్తున్నారని ఆ సమయంలో రైతులు మోటార్లను ఆన్ చేస్తే అవి కాలిపోతున్నాయని అన్నారు. రైతులు పెట్టిన పెట్టుబడి రాక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అలాంటి సమయంలో రైతులకు కనీసం విద్యుత్ సరఫరా చేయకుండా అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. తక్షణమే రైతులకు న్యాయమైన విద్యుత్ అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంఘం నాయకులు వీరబోయిన వెంకన్న, ప్రజాతంత్ర విద్యార్థి సంస్థ జిల్లా కార్యదర్శి భాష్యం సునీల్, ఉప్పుల మల్లయ్య, అనంతుల ఎల్లయ్య, కొలకపొంగు వాసు, నల్లగొండ లింగయ్య, అభిమాళ్ల ఎంకన్న, సిద్దుల వెంకన్న, సిగ రవి, తదితరులు పాల్గొన్నారు.

గద్దర్‌ను విమర్శించడం సరి కాదు

- డీసీసీ ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం



కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ ప్రజా యుద్ధనౌక గద్దర్‌ను అవమానపరిచేలా అనుచిత వ్యాఖ్యలు చేశారని, ఆ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని, క్షమాపణ చెప్పాలని డీసీసీ ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.సాహిత్యం, కళారూపం ద్వారా తెలంగాణ రాష్ట్ర సాధనలో క్రియాశీలకంగా ప్రజలను చైతన్య పరుస్తూ పోరాడిన ప్రజా గాయకుడు గద్దర్ అన్నారు. గద్దర్‌పై అర్థరహితంగా బండి సంజయ్ మాట్లాడడం సిగ్గుచేటన్నారు.బీజేపీ నేతలను హత్య చేయించిన గద్దర్‌కు అవార్డు ఇవ్వకూడదని, నిరాధారమైన ఆరోపణలు చేస్తూ మీడియా సాక్షిగా మాట్లాడిన బండి సంజయ్‌కు కేంద్రమంత్రిగా కొనసాగే అర్హత లేదన్నారు. బండి సంజయ్ బహిరంగ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. గద్దర్ ప్రజల గుండెల్లో పొడుస్తున్న పొద్దు మీద నడుస్తున్న కాలంగా ఉంటారన్నారు. కాషాయీ మనువాద మతోన్మాద బానిసలకు బానిసలరా లేండిరా అంటూ తిరుగుబాటు చేసి భారత రాజ్యాంగమై, రక్షణ కవచమై ప్రజల గొంతుకై ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి కరెంటోతు భిక్షపతినాయక్, డీసీసీ కార్యదర్శి ఏపూరి సతీష్, జిల్లా నాయకులు కత్తుల లక్ష్మయ్య, కరెంటోతు శ్రీరామ్‌నాయక్, కరెంటోతు బన్సీనాయక్, గోపినాయక్, కురిమిద్దె యాదయ్య, మంచాల ఇమాలి, కరెంటోతు రాంసింగ్ తదితరులు పాల్గొన్నారు.

ఇక్రిసాట్‌ను సందర్శించిన రాఘవేందర్ యాదవ్

నవతెలంగాణ-మునుగోడు

హైదరాబాద్ పటాన్ చెరువులోని ఇక్రిసాట్‌ను మండలంలోని చల్మెడ గ్రామానికి చెందిన గ్లోబల్ అగ్రి ఇన్నోవేటివ్ రీసెర్చ్ ఫార్మ్ వ్యవస్థాపక అధ్యక్షులు రాఘవేందర్ యాదవ్ బుధవారం సందర్శించి డాక్టర్ సైంటిస్ట్ ప్రసాద్‌తో కలిసి స్వల్పకాలిక నూతన కంది వంగడాల డెవలప్మెంట్ చేసే క్రమంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి విశ్లేషించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న రోజుల్లో వ్యవసాయ రంగంలో విప్లవాత్మకమైన మార్పు రావాలి క్షేత్రస్థాయిలో రైతులు పంటలు వేసే క్రమంలో పంటలపై అవగాహనతో పంట సాగు చేయాలి అని అన్నారు. భూమి సారవంతాన్ని పెంపొందించుకొని రసాయనాలు తగ్గించి సహజ ఎరువులతో భూసారాన్ని పెంపొం దించుకొని పంట సాగు చేసినట్లయితే ఖర్చులు తగ్గి ఆదాయం పెంచే విధంగా ప్రయత్నం చేయాలన్నారు.

గురుకుల పాఠశాల అడ్మిషన్‌లను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-నిడమనూరు

గురుకులాల్లో 6 నుండి ఖాళీగా ఉన్న సీట్లకు అర్హులైన విద్యార్థులు ఆన్లైన్‌లో దరఖాస్తులు సమర్పించాలని నిడమానూరు గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఉషారాణి కోరారు. బుధవారం ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి నివేరు వేరుగా కలసి అడ్మిషన్ కరపత్రాలులు ఆవిష్కరించారు. 2024-2025 ఏడాది విద్యాభ్యాసం కొరకు ఫిబ్రవరి 1వరకు ఆన్లైన్‌లో తమ దరఖాస్తులు నమోదు చేసుకోవాలని తెలిపారు. వారిని కలిసిన వారిలో ఉపాధ్యాయులు దేవిక శివాణి తదితరులు పాల్గొన్నారు.

వేతనాలు అందించాలని వినతి

నవతెలంగాణ-కట్టంగూర్



గత 3 నెలలుగా వేతనాలు అందకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఉపాధి హామీ పథకం ఉద్యోగులు బుధవారం ఎంపీడీవో జ్ఞాన ప్రకాష్ రావుకు వినతిపత్రం అందజేశారు. జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో పనిచేసే ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, తోపాటు ఏపీవో లకు కూడా వేతనాలు అందకపోవడంతో పూట గడవని పరిస్థితి ఏర్పడిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వినతి పత్రం అందించిన వారిలో ఏపీవో రామ్మోహన్, టెక్నికల్ అసిస్టెంట్లు నాగభూషణం, రాణి, విజయలక్ష్మి, ఫీల్డ్ అసిస్టెంట్లు యాదగిరి, లక్ష్మణ్ ,స్వాతి, రమేష్, ధనమ్మ నిర్మల, సిబ్బంది ఉన్నారు.

సువెన్ ఫార్మా కంపెనీని జనావాసాలకు దూరంగా తరలించాలి

- సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

సూర్యాపేట పట్టణంలోని శాంతినగర్‌లో ఉన్న సువెన్ ఫార్మా కంపెనీని వెంటనే అక్కడ నుండి జనావాసాల దూరంగా తరలించాలని సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ సూర్యాపేట జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ డిమాండ్ చేశారు. బుధవారం సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ సూర్యాపేట డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో సువెన్ ఫార్మా కంపెనీని జనావాసాలకు దూరంగా తరలించాలని లేదా కంపెనీని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సువెన్ ఫార్మా కంపెనీ 30 సంవత్సరాల క్రితం దొంగఅనుమతి పత్రాలతో కంపెనీని స్థాపించి, అక్రమంగా ఫ్యాక్టరీని నడిపిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఇది జనావాసాల మధ్య ఉండటం వలన ప్రజలకు ఊపిరితిత్తుల వ్యాధులు, గుండె జబ్బులు, లివర్ సంబంధించిన క్యాన్సర్, మెదడుకు సంబంధించిన జబ్బులు రావడం వలన వందలాది మంది రోగగ్రస్తులు అయ్యారని ఆవేదన చెందారు. పదుల సంఖ్యలో మరణాలు కూడా సంభవించాయని ఆయన ఆరోపించారు. ఈ కంపెనీ యాజమాన్యం ప్రభుత్వ భూమిలో ఉన్న కాలువను కబ్జా చేశారని ఆరోపించారు. ప్రభుత్వ భూమిని అక్రమంగా ఆక్రమించిన సెవెన్ ఫార్మా కంపెనీపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలా చేయని యెడల మా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కంపెనీని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సూర్యాపేట డివిజన్ కమిటీ కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పిడిఎస్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్, అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు పేర్ల నాగయ్య, టియుసిఐ జిల్లా అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్, పార్టీ డివిజన్ కమిటీ సభ్యులు ఎస్కే సయ్యద్,పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు మారసాని చంద్రకళ, సహయ కార్యదర్శి సంతోషి, కోశాధికారి జయమ్మ,పిడిఎస్యు జిల్లా నాయకులు విజయ్ రెడ్డి,శేషగిరి, మోహన్, కట్ట రమేష్, కట్ట కల్పన, విజయ్, గోగుల వీరబాబు, ఐతరాజు పద్మ,శంకర్, అరుణ, ఎల్లమ్మ, పద్మ పాల్గొన్నారు.

పనిముట్లు అందజేత

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన విశ్వకర్మ యోజన పథకం ద్వారా శిక్షణ పొందిన పలువురికి బీజేపీ మాజీ మండల అధ్యక్షుడు అంబటి కరుణాకర్‌రెడ్డి బుధవారం పనిముట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని మోడీ చేతివృత్తుల వారికి చేయూతను అందించడం కోసం పేద మధ్యతరగతి ప్రజలకు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని దేశంతో విశ్వకర్మ పథకాన్ని ప్రవేశ పెట్టారని, తద్వారా సంబంధిత వృత్తుల వారికి ఉచిత శిక్షణ ఇవ్వడం కాక ఆయావృత్తులకు సంబంధించిన వారికి పనిముట్లను అందించడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ దాసరాజు నరేష్, విశ్వకర్మ పథకం అసెంబ్లీ కన్వీనర్ చిలుకూరి శ్యామ్, చెన్ను నర్సిరెడ్డి, ఫణీందర్‌రెడ్డి, శ్రీనివాస్, కిషోర్, నాగచారి, ఉపేందర్, సురేందర్, యాదగిరి, వినయ్ పాల్గొన్నారు.

విద్యుద్ఘాతో గేదెమృతి

నవతెలంగాణ-పెద్దవూర



విద్యుద్ఘాతంతో గేదె మృతి చెందిన సంఘటన మండలంలో బుధవారం చోటు చేసు కుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని పర్రీతండాకు చెందిన పాల్తీలాలుకు చెందిన రైతు ఫామాయిల్ తోటలో కట్టేసిన గేదే సాయంత్రం తెంచుకొని మేసుకుంటూ పోయి అక్కడ పంట చేనులో ఉన్న ట్రాన్స్ ఫార్మర్ దగ్గర విద్యుత్ వైరుకు తగిలి అక్కడి కక్కడే మృతి చెందినది. గేదే విలువ రూ.55,000లు ఉంటుందని బాధితుడు తెలిపారు. గేదే పాలతో కుటుంబాన్ని పోషించు కుంటున్న రైతు గేదే మృతి చెందడం తో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.కావున ప్రభుత్వం తమను ఆదుకోవాలని కుటుంబ సభ్యులు వేడుకంటున్నారు.

పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు కిరణ్ ఎన్నిక

నవతెలంగాణ-అర్వపల్లి

ఖమ్మం జిల్లా కేంద్రంలో రెండవ సారి పీడీఎస్‌యుల విలీన సభలో పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మూడోసారి సూర్యాపేట జిల్లా జాజిరెడ్డిగూడెం మండల కేంద్రానికి చెందిన పోలే బోయిన కిరణ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తామన్నారు. మహాత్మా గాంధీ యూనివర్సిటీకి 200 కోట్లు నిధులు విడుదల చేయాలని, సూర్యాపేట జిల్లా కేంద్రంలో వ్యవసాయ కళాశాల, ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల, ప్రతి మండలానికి ఒక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని అన్నారు. లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థుల లోకంతో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్మిస్తామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలని హెచ్చరించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్నటువంటి విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అమలు చేసి హాస్టల్లో చదువుతున్నటువంటి విద్యార్థుల యొక్క సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

పీఆర్ఆర్ స్టడీ మెటీరియల్ ఆవిష్కరించిన మంత్రి సీతక్క



నవతెలంగాణ-మర్రిగూడ

పీఆర్ఆర్ స్టడీ మెటీరియల్ ను పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క బుధవారం హైదరాబాదులోని తన ఛాంబర్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వ అందించే మెటీరియల్ తో పాటు పీఆర్ ఆర్ ఫౌండేషన్ అందిస్తున్న లాస్ట్ మినిట్ రివిజన్ బుక్ ఎగ్జామ్ మెటీరియల్ అందించడం అభినందనీయమన్నారు.ఫౌండేషన్ చైర్మెన్ చేల్లం పాండురంగారావు విద్యార్థుల మేధస్సును పెంపొందించడం కోసం ఇలాంటి ఆలోచన చేయడం చాలా సంతోషకరమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆ ఫౌండేషన్ జనరల్ సెక్రెటరీ సోమ జ్యోతి,చేల్లం వెంకటేష్,యం.శివాని,తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ సమావేశాన్ని విజయవంతం చేయాలి

నవతెలంగాణ-మోతె

ఈనెల 31న జరుగు బీఆర్ఎస్ సమావేశానికి కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షులు శీలం సైదులు పిలుపునిచ్చారు. బుధవారం మండల పరిధిలోని ఉషాన బాధ గ్రామంలో మాజీ ఎంపీపీ ఆరే లింగారెడ్డి నివాసములో పార్టీ సన్నాయిక సమావేశం నిర్వహించారు సందర్భంగా మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ కోసం శ్రమించే ప్రతి కార్యకర్తకు అండగా నిలుస్తుందని పేర్కొన్నారు ఈ సమావేశానికి మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ హాజరవుతున్నట్లు చెప్పారు.

మోగిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల భేరి



- **నోటిఫికేషన్ జారీ ఫిబ్రవరి 3, నామినేషన్ల చివరి తేదీ 10, 11న నామినేషన్ల పరిశీలన ,13న ఉపసంహరణ 27న పోలింగ్, మార్చి3న ఓట్ల లెక్కింపు**

నవ తెలంగాణ - నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

నల్లగొండ ఖమ్మం వరంగల్ ఉపాధ్యాయ ప్రస్తుత ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి పదవీకాలం మార్చి29 2025 పూర్తి కానుంది.దీంతో ఆస్థానం ఎన్నికలు నిర్వహించడానికి భారత ఎన్నికల ఎన్నికల సంఘం ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో ఎమ్మెల్సీల ఎన్నికలు నిర్వహించడానికి బుధవారం ఎన్నికల భేరి మోగించింది. ఈ ఎన్నికలకు సంబంధించి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ తక్షణం అమల్లోకి వస్తుంది. అని ప్రకటించింది. ఫిబ్రవరి 3వ తేదీన నోటిఫికేషన్, విడుదల చేయనున్నారు.నామినేషన్లు వేయడానికి చివరి తేదీ10 ఫిబ్రవరి, స్వీకరిస్తారు. నామినేషన్ల పరిశీలన ఫిబ్రవరి, 11ఉపసంహరణకు చివరి తేదీ 13 ఫిబ్రవరి, 2025 పోలింగ్ తేదీ27 ఫిబ్రవరి, 2025 (గురువారం)ఉదయం 8గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు ఎన్నికలు నిర్వహించనున్నారు. ఓట్ల లెక్కింపు మార్చి3న ప్రారంభమవుతుంది.

ఉపాధ్యాయ ఓటర్లు 24905

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు ఓ జాబితా రూపొందించేందుకు రాష్ట్ర షెడ్యూలు ప్రకటించింది.ప్రకారం ఓటర్ల నమోదుక్రమం సెప్టెంబర్ 30 నుంచిప్రారంభం కాగా.. నవంబర్ 6 వరకు దరఖాస్తు స్వీకరించారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గంలో మొత్తం (28698) ఫారాలు వచ్చాయి. అందులో 22554 ఆమోదించబడ్డాయి , 6144 తిరస్కరించబడ్డాయి. అనంతరం మళ్లీ దరఖాస్తులను స్వీకరించారు . ఓటర్ల జాబితా డీఈవో, కలెక్టర్లు, ఆర్డిఓ , అన్ని కార్యాలయాల్లో ప్రచురించబడింది. జిల్లాల వారీగా ఓటర్లు డ్రాఫ్ట్ ప్రకారం జిల్లాల వారీగా ఓటర్లు - ఈ క్రమంలో 12 జిల్లాలు 191 మండలాల్లో అర్హులైన ఉపాధ్యాయులు ఓటు హక్కుఫారం 18, 19 ద్వారా నమోదు చేసుకున్నారు.. 6వతేదీ 7 గంటల వరకు 27446 ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకున్నట్లు అధికారులు పేర్కొన్నారు. తిరిగి మళ్లీ దరఖాస్తు చేసుకుని వారికి దరఖాస్తుచేసుకోవడానికి అవకాశం కల్పించారు.ఖమ్మం నల్గొండ వరంగల్ ఉమ్మడి జిల్లా పరిధిలో 12 జిల్లాలకు గాను 191 మండలాల్లో .2025 ఎన్నికల్లో ప్రస్తుతం ఈ ఏడాది 24905 ఉన్నట్లు తుది జాబితా ప్రకటించారు..2019లో తుది జాబితా 20888 ఓటర్లు ఉన్నారు

దళితులు వంట చేస్తున్నారని సాకుతో..
విద్యా కమిటీ మధ్యాహ్న భోజన ఏజెన్సీ బహిష్కరణ

- **టీచర్లకు మధ్యాహ్న భోజనం లో గుడ్లు పెట్టలేదని కక్ష**
- **పోలీస్ పహరా లో మధ్యాహ్న భోజనం**
- **అంటరానితనానికి చోటు లేదు..విచారణ జరుపుతాం జిల్లా విద్యాధికారి బిక్షపతి**





నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

ఉపాధ్యాయులకు మధ్యాహ్న భోజనంలో గుడ్లు వండి పెట్టలేదని కక్ష సాధింపు చర్యలకు పాల్పడి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీతో దళితులు వంట చేస్తున్నారని సాకుతో మధ్యాహ్న భోజన ఏజెన్సీ ని తొలగించి పోలీస్ పహారా లో మధ్యాహ్న భోజనం సిద్ధం చేస్తున్న సంఘటన మునుగోడు మండలం కొంపల్లి గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వెలుగులో కి వచ్చింది. మధ్యాహ్న భోజన కార్మికులు, విద్యార్థులు తెలిపిన వివరాల ప్రకారం ఆ గ్రామానికి చెందిన. బోయపర్తి సుజాత బోయపర్తి సుగుణమ్మ బోయపర్తి అంజమ్మ అను కార్మికులు మధ్యాహ్న భోజన పథకంలో సుమారుగా 18 సంవత్సరాల నుంచి ఎలాంటి రిమార్కులు లేకుండ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వండి పెడుతున్నారు. డిసెంబర్ నెల వరకు విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులకు సైతం మధ్యాహ్న భోజనం లో గుడ్లు వండి పెడుతున్నారు. పెరిగిన ధరలకు తాము కేవలం విద్యార్థులకు మాత్రమే పెడతాము ఉపాధ్యాయులకు పెట్టలేమని ఏజెన్సీ వారు నిరాకరించారు. దీంతో ఆ పాఠశాల పి ఈ టి. పిఈటి సుధాకర్ రెడ్డి విద్యార్థులను ఏజెన్సీకి వ్యతిరేకంగా సంసిద్ధులు చేశారు. ఇటీవల ఆ పాఠశాలకు అదనపు తరగతి గదులను ప్రారంభించడానికి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హాజరైనప్పుడు ఆ విద్యార్థులతో ఆ ఏజెన్సీ పై ఫిర్యాదు చేయించారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే ఏజెన్సీ మార్చేయండి అని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటనారాయణ కు ఆదేశించారు. దీంతో ఆ పాఠశాల అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ మాజీ ఎంపీటీసీ మోదుగుల శ్యామల దళితులు వండితే మా పిల్లలు తినాలా? అనీ ఏజెన్సీని మార్చాలని కమిటీ తీర్మానం చేసి పాఠశాలలో మధ్యాహ్నం భోజనం వండకుండా అడ్డుకుంటున్నారు. గత మూడు రోజులుగా పోలీస్ పహారాలో మధ్యాహ్న భోజనం సిద్ధం చేసి విద్యార్థులకు వడ్డిస్తున్నారు. విషయంపై జిల్లా విద్యాధికారి బిక్షపతి కి ఫిర్యాదు చేశారు..

అంటరానితనానికి చోటు లేదు... విచారణ జరుపుతాం జిల్లా విద్యాధికారి బిక్షపతి

పాఠశాలలో మధ్యాహ్న భోజనం సిద్ధం చేసే ఏజెన్సీలలో దళితులు వండి పెడితే తినాలా? అనే అంశం నికి పాఠశాలలో అంటరానితనానికి చోటు లేదని . పాఠశాలలో విచారణ జరిపి అలాంటి వారిపై ఉపేక్షించకుండా చర్యలు తీసుకుంటామని నవతెలంగాణ కు వివరణ ఇచ్చారు.

రాజకీయాలకతీతంగా నందికొండ అభివృద్ధికి కృషి

- **ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి**

నవతెలంగాణ-నాగార్జునసాగర్

రాజకీయాలకు అతీతంగా నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తానని సాగర్ నియోజకవర్గ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు. నందికొండ మునిసిపాలిటీ పాలకవర్గం పదవీకాలం పూర్తయిన సందర్భముగా బుధవారం మున్సిపాలిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఐదు సంవత్సరాలుగా నందికొండ మునిసిపాలిటీకి సేవలు అందించిన చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ ,కౌన్సిలర్లను ఘనంగా సన్మానించారు . అనంతరం ఆయన మాట్లాడుతూ నాగార్జునసాగర్ శాసనసభ్యుని గానే కాకుండా నందికొండ మునిసిపాలిటీ ఓటర్‌గా ఉన్నందుకు ఆనందంగా ఉందన్నారు. తన చిన్ననాటి జ్ఞాపకాలని నాగార్జునసాగర్ తోనే ముడిపడి ఉన్నాయన్నారు. తన తండ్రి గారైన మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి నాగార్జునసాగర్ లో రాజకీయాలకు అతీతంగా ఇక్కడి ప్రజలను తమ కుటుంబ సభ్యులుగా చూసుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కర్నాటి లింగారెడ్డి మున్సిపాలిటీ కమిషనర్ శ్రీను, మాజీ మున్సిపాలిటీ చైర్ పర్సన్ తిరుమల కొండ అన్నపూర్ణ, మాజీ వైస్ చైర్ పర్సన్ ఆదాసు నాగరాణి విక్రమ్, మాజీ కౌన్సిలర్లు తిరుమల కొండ మోహన్ రావు ,రమేష్ జి, మంగుతా నాయక్, ఈర్ల రామ కృష్ణ, శిరీష మోహన్ నాయక్, మందా రఘువీర్ బిన్నీ, నిమ్మల ఇందిరా, నందికొండ మున్సిపాలిటీ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



వేతనాలివ్వాలని ఉపాధి హామీ సిబ్బంది వినతి

నవతెలంగాణ-నకిరేకల్

ఉపాధి హామీలో పనిచేస్తున్న ఏపీవోలు, ఇంజనీరింగ్ కన్సల్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, ఫీల్డ్ అసిస్టెంట్ల కు వేతనాలు వెంటనే మంజూరు చేయాలని కోరుతూ ఉపాధి హామీ సిబ్బంది బుధవారం ఎంపీడీవో చంద్రశేఖర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏపీవో రమణయ్య మాట్లాడుతూ గత మూడు నెలలుగా ఉపాధి హామీ సిబ్బందికి వేతనాలు లేక తీవ్ర ఇబ్బంది పడుతున్నారన్నారు. ప్రభుత్వ అన్ని పనులలో ఉపాధి హామీ సిబ్బందిని భాగస్వామ్యం చేస్తూ నర్సరీల నిర్వహణ, ఉపాధి హామీ కూలీలతో పనులు చేయించడం, గ్రామీణ ప్రాంతాలలో సిసి రోడ్లు, ప్రజా పాలనలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కోసం పనిచేస్తున్నారని పేర్కొన్నారు. మూడు నెలలుగా గ్రామీణ ప్రాంతంలో పనిచేసే ఫీల్డ్ అసిస్టెంట్లు, మండల స్థాయిలో పనిచేసే ఏపిఓ, ఈసి, కంప్యూటర్ ఆపరేటర్లకు జీతాలు రాక కుటుంబాలు గడవడం కష్టంగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధి హామీ సిబ్బంది ఉన్నారు.

వర్క్ హాలిడే కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

- **సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్**



నవతెలంగాణ-చిట్యాల

ఫిబ్రవరి 2, 3 ,4 తేదీల్లో మండల కేంద్రంలోని ప్రైవేట్ ఎలక్ట్రిషన్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టే వర్క్ హాలిడే (టూల్ డౌన్)కార్యక్రమం జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ విజ్ఞప్తి చేశారు. చిట్యాల మండల ప్రైవేటు ఎలక్ట్రీషియన్ వర్కర్స్ యూనియన్ (సిఐటీయు) ఆధ్వర్యంలో జరిపే టూల్ డౌన్ కరపత్రాలను ఆయన వివిధ భవన నిర్మాణ కార్మిక సంఘాల ప్రతినిధులతో కలిసి విడుదల చేశారు. పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలకనుగుణంగా ఎలక్ట్రిషన్ వర్కర్స్ రేట్లు పెంచాల్సిన పరిస్థితి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. రేట్లు పెంచడం కోసం మూడు రోజులపాటు మండల కేంద్రంలో పనులు నిలిపి వేసి బిల్డింగ్ కాంట్రాక్టులకు, పరిశ్రమ ల,ఇంటి యజమానులకు, తెలియపర్చడం కోసం ఈ వర్క్ హాలిడే కార్యక్రమం కార్మికులు చేపట్టారని తెలిపారు.తాడూరు చంద్రం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రైవేటు ఎలక్ట్రీషియన్ వర్కర్స్ యూనియన్ నల్లగొండ, సూర్యాపేట జిల్లాల అధ్యక్షులు వరికుప్పల హన్మంతు,తోట శ్రవణ్ కుమార్, చిట్యాల మండల అధ్యక్షులు బరాల స్వామి, సీనియర్ నాయకులు బెల్లి యాదయ్య,కమ్మంపాటి నర్సింహా, వివిధ భవన నిర్మాణ కార్మిక సంఘాల నాయకులు పాల నర్సింహా, మంచాల గణేష్,లింగుస్వామి,రమణ తదితరులు పాల్గొన్నారు.

కొండ శంకరయ్య గౌడ్ చిత్రపటానికి నివాళులు

నవతెలంగాణ-నకిరేకల్

కట్టంగూరు మండలం పిట్టంపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ కొండ లింగస్వామి గౌడ్ తండ్రి కొండ శంకరయ్య గౌడ్ దశదినకర్మ బుధవారం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

గిరిజన బాలికల వసతి గృహంలో ఫుడ్ పాయిజన్ కలకలం

- **హాస్టల్‌కు చెందిన ఐదుగురు విద్యార్థులు**
- **వాంతులతో తీవ్ర అస్వస్థత**
- **ప్రయివేటు ఆస్పత్రికి తరలింపు**



నవతెలంగాణ-సూర్యాపేట

జిల్లా కేంద్రంలోని గిరిజన బాలికల వసతి గృహంలో ఫుడ్ పాయిజన్ కలకలం రేపింది. బుధవారం స్థానిక గిరినగర్‌లోని ఎస్టీ గురుకుల హాస్టల్‌లో ఐదుగురు విద్యార్థులు వాంతులతో తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. వారు మధ్యాహ్నం ఒంటి గంటకు పక్కనే ఉన్న అర్బన్ హెల్త్ సెంటర్‌కు వెళ్లారు. అయినా తగ్గక పోవడంతో హాస్టల్ అధికారులకు వారు సమాచారం ఇచ్చారు. సాయంత్రం నాలుగు గంటలకు ప్రయివేట్ ఆసుపత్రికి వారిని తరలించారు. కాగా మధ్యాహ్నం ఒంటి గంటకు ఘటన జరిగితే పిల్లల తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వక పోవడం గమనార్హం. విద్యార్థులు చికిత్స పొందే ఆసుపత్రి పేరు కూడా చెప్పకుండా దాచినట్టు తెలుస్తోంది. ఒక్కరికే జ్వరం వచ్చిందని, టాబ్లెట్ ఇచ్చి పంపించారని వారు చెప్పారు. కానీ కొంతమంది విద్యార్థులు ఆసుపత్రికి వెళ్ళారని హాస్టల్ వద్ద విద్యార్థులు చెప్పారు. విచారణ చేయగా ఓ ప్రయివేటు ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స చేయిస్తున్నట్లు మీడియాకి తెలిసింది. మీడియా వెళ్లే లోపు విద్యార్థులను ఎం జరుగలేదంటూ ఒకే విషయంపై వారితో అధికారులు చెప్పించారు. విషయం తెలుసుకున్న ఆర్డీవో వేణుమాధవ్, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి శంకర్‌లు హుటాహుటిన హాస్పిటల్‌కు వెళ్లి విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని సమీక్షించారు. పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు హాస్పిటల్ వద్దకు వచ్చి ఫుడ్ సరిగా పెట్టడం లేదని అధికారులను ప్రశ్నించారు. కాగా విద్యార్థులు చికిత్స పొందిన అనంతరం ఆరోగ్యం మెరుగు పడడంతో సురక్షితంగా హాస్టల్‌కు వెళ్లారు.

కండోనేషన్ పేరుతో విద్యార్థుల నుండి రూ. వేలు వసూలు



నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

హాజరుశాతం తక్కువ ఉండడంతో కండోనేషన్ పేరుతో ప్రతి విద్యార్థుల నుండి వేల రూపాయలు వసూలు చేస్తున్న విజ్ఞాన్ ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకొని, విద్యార్థులకు న్యాయం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు, జిల్లా ఉపాధ్యక్షులు పల్లెశివ డిమాండ్ చేశారు.బుధవారం పోచంపల్లి మండలంలోని దేశ్‌ముఖ్ గ్రామంలో విజ్ఞాన్ ఇంజనీరింగ్ కళాశాల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... దేశ్ముఖి గ్రామంలోని విజ్ఞాన్ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థుల హాజరు శాతం తక్కువ ఉండడంతో కండోనేషన్ పేరుతో ప్రతి విద్యార్థిని వేల రూపాయలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ఇంజనీరింగ్ కళాశాల సంబంధించింది హాజరుశాతం తక్కువ ఉండడంతో ఎలాంటి ఫీజు తీసుకోవడం ఉండదన్నారు. 350 రూపాయలు మాత్రమే తీసుకోవాలని జీవో చెబుతుంది కానీ ఈ జీవోను తుంగలో తొక్కుతూ విజ్ఞాన్ ఇంజనీరింగ్ కళాశాల ఇష్టానుసారంగా విద్యార్థుల నుండి వేల రూపాయలు వసూలు చేయడం జరుగు తుందన్నారు. విద్యార్థుల నుంచి వేల రూపాయలు తీసుకుంటున్న రసీదులు మాత్రం ఇవ్వడం లేదన్నారు. 350 రూపాయలు మాత్రమే తీసుకున్నట్లు రసీదు ఇవ్వడం జరుగుతుందన్నారు. విద్యార్థుల నుండి కండోనేషన్ పేరుతో వసూలు చేసిన ఎందుకు రశీదులు ఇవ్వడం లేదని డిమాండ్ చేశారు, విద్యార్థుల నుండి ఫీజులు వసూలు చేస్తున్న కళాశాల యాజమాన్యంపై సమగ్ర విచారణ చేసి, కళాశాలపై చర్యలు తీసుకోవాలని, విద్యార్థి నుంచి వసూలు చేసిన డబ్బులను తిరిగి విద్యార్థులకు అందజేయాలన్నారు. లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులను సమీకరించి పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మాజీ మండల నాయకులు మధు,దుబ్బాక జగన్, జిల్లా కమిటీ సభ్యులు తీగుళ్ళ శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఫొటోగ్రాఫర్స్ సంక్షేమానికి కృషిచేస్తాం

నవతెలంగాణ-చౌటుప్పల్



ఫొటో అండ్ వీడియోగ్రాఫర్స్ సంక్షేమానికి కృషిచేస్తామని నూతనంగా జిల్లా ఉపాధ్యక్షునిగా ఎన్నికైన ఎర్రోజు యజ్ఞమాచారి, సహాయకార్యదర్శి గంగాపురం కాటంరాజుగౌడ్, సలహాదారులు విశ్వనాథ్ చంద్రశేఖర్ తెలిపారు. బుధవారం మున్సిపల్‌కేంద్రంలోని గట్టు శ్రీరాములు ఫంక్షన్‌హాల్‌లో మండల ఫొటో అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు తంబరేని రవీందర్, మండల అధ్యక్షులు తొర్పునూరి సాయిలుగౌడ్, ప్రధానకార్యదర్శి సుక్క స్వామి, కోశాధికారి వనం రుషి, కందగట్ల కృష్ణ, ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ పాల్గొన్నారు.

కొండా లక్ష్మణ్ బాబూజీ విగ్రహం ఏర్పాటు చేయాలని వినతి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

ఆచార్య కొండా లక్ష్మణ్‌బాపూజీ కాంస్య విగ్రహాన్ని భువనగిరి పట్టణంలో ముఖ్య కూడలిలో ఏర్పాటు చేయాలని కోరుతూ జిల్లాపద్మశాలి సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్ హనుమంతరావుకు వినతిపత్రం ంఅందజేశారు. తెలంగాణ తొలిదశ ఉద్యమకారుడు, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు లక్ష్యంగా పోరాడిన మహోన్నత వ్యక్తి అయిన కొండా లక్ష్మణ్‌బాపూజీ రాష్ట్ర ఏర్పాటు కోసం తన మంత్రి పదవిని సైతం రాజీనామా చేసి పోరాటం చేశారన్నారు. భువనగిరిలో పట్టణంలోని ముఖ్యకూడలిలో విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని, ఆయన చేసిన పోరాటాని గుర్తించాలని కోరారు.వినతిపత్రం అందజేసిన వారిలో జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు చిక్కా వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు వల్లందాస్ ఆదినారాయణ, ఎస్.సత్తయ్య, ఆర్ ఉషారాణి, బాలనర్సయ్య, లక్ష్మీనారాయణ, దిడ్డి సత్యం , పెంట సిద్ధులు, నాయకులు ఉన్నారు.

మున్సిపల్ మాజీ వైస్‌చైర్మెన్ శ్రీశైలంగౌడ్‌కు సన్మానం

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో బుధవారం స్వాగత్ రియల్ ఎస్టేట్ వారి ఆధ్వర్యంలో మున్సిపల్ మాజీ వైస్‌చైర్మెన్ బత్తుల శ్రీశైలంగౌడ్‌ను స్థానిక నాయకులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ 19వ వార్డులో నెలకొన్న సమస్యలను శ్రీశైలంగౌడ్ ఎప్పటికప్పుడు పరిష్కరించారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో నాయకులు గుజ్జుల సురేందర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, అన్నమోని గోవిందరాజు, కాసుల వెంకటేశం, ఉడుగు శ్రీనివాస్‌గౌడ్, మల్లేశ్‌గౌడ్, పస్తం గంగరాములు, అమృతం వెంకటేశం, బత్తుల నర్సింహా, తొర్పునూరి వెంకటేశం, కుక్కలనర్సింహ, చెరుకు లింగస్వామి, వీరమల్ల యాదయ్య, ఉష్కాగుల రమేశ్, శ్రీశైలం, ఎంఎస్.గౌడ్, వడ్డేగోని నర్సింహాగౌడ్ పాల్గొన్నారు.

ఆర్థిక ఇబ్బందులు పడుతున్నాం..జీతాలు ఇయ్యండి మహా ప్రభో

నవతెలంగాణ-రామన్నపేట



మూడు నెలలుగా జీతం రాక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నాం, కుటుంబాలు గడవని పరిస్థితి నెలకొంది.జీతాలు ఇవ్వండి మహాప్రభో అంటూ మండల ఉపాధిహామీ ఉద్యోగులు బుధవారం స్థానిక ఎంపీడీవో భూక్యా యాకూబ్ నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. తమరు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ఉద్యోగులు వినతిపత్రంలో కోరారు. ప్రభుత్వం ఆదేశానుసారం అన్ని పనులు చేస్తున్నాం, ముఖ్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మొదలుపెట్టిన నాలుగు పథకాలలో ఒకటైన ఆత్మీయ బరోసా విజయవంతానికి పండుగ, సెలవులు అనకుండా రాత్రింబగళ్లు కష్టపడి పనిచేసిన మా కష్టాన్ని కూడా ప్రభుత్వం గుర్తించకుండా మూడు నెలలు జీతాలు ఇవ్వకపోవడం వల్ల కుటుంబాలు పస్తులు ఉండే పరిస్థితులు వచ్చాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఏపీఓ వెంకన్న, టీఏఎస్ ప్రవీణ్, హరికృష్ణ, సుచరిత, మధు, సీఓ ఎస్ యాదగిరి, ఉమా, రాణి, ఎఫ్ఏఎస్ నరేందర్, నరేష్ తమ ఆవేదనను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుపోవాలని విజ్ఞప్తి చేశారు.

రామన్నపేటలో చోరీ



నవతెలంగాణ- రామన్నపేట

రామన్నపేట మండల కేంద్రంలో చోరీ సంఘటన బుధవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే రామన్నపేట మండలం లక్ష్మాపురం గ్రామానికి చెందిన బత్తుల శ్రీను గత కొన్నేళ్లుగా మండల కేంద్రంలోని చిన్న మసీదు ప్రాంతంలో ఇల్లు అద్దెకు తీసుకుని నివాసము అంటూ చిట్యాల రోడ్డులోని ఐడియల్ కంపెనీలో కార్మికులుగా పనిచేస్తున్నారు. ఆయన డ్యూటీ కి వెళ్లలగా, ఆయన భార్య ఇంటికి తాళం వేసి టైలరింగ్ పనికి వెళ్ళింది. సాయంత్రం ఇంటికి వచ్చి చూడగా తాళం తీసి ఉండడంతో కంగు తిన్నది. ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు ఇంటికి వేసిన తాళాలు తీసి బీరువాలో ఉన్న మూడు తులాల బంగారంతో పాటు 50వేల రూపాయల నగదు చోరీ చేసినట్లు వచ్చుగా బాధితులు తెలిపారు. విషయం తెలుసుకున్న పోలీసులు క్లూస్ టీమ్ ను రప్పించి వివరాలు సేకరిస్తున్నారు. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

జిల్లాలోని నాలుగు ఎత్తిపోతల పథకాలకు భూసేకరణ

- **రాష్ట్ర భూసేకరణ ఆర్ అండ్ ఆర్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి**

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



జిల్లాలోని నాలుగు కొత్త ఎత్తిపోతల పథకాలకు భూసేకరణ పనులు త్వరగా పూర్తి చేయాలని రేవెన్యూ ఇరిగేషన్ అధికారులను కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి ఆదేశించారు. బుధవారం సూర్యాపేట కలెక్టరేట్ కార్యాలయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో ఇరిగేషన్ అధికారులతో కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్‌తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జిల్లాలో మంజూరైన నాలుగు ఎత్తిపోతల పథకాలైన, బెట్ట తండా లిఫ్ట్ ఇరిగేషన్ పాలకీడు మండలం, రాజీవ్ గాంధీ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం చింతలపాలెం మండలం, రెడ్ల కుంట లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం కోదాడ మండలం, ఉత్తమ్ పద్మావతి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ అనంతగిరి మండలం చెందిన నాలుగు ఎత్తిపోతల పథకాలు జిల్లాకు మంజూరు అయ్యాయని, వీటి ఏర్పాటు కొరకు భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేసి ఇరిగేషన్ శాఖకు అప్పగించాలని అలాగే ఇరిగేషన్ అధికారులు ఈ నాలుగు ఎత్తిపోతల పథకాల పనులు త్వరగా పూర్తి చేయవలసిందిగా తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ పి రాంబాబు ఇరిగేషన్ ఎస్సీ శివ ధర్మ తేజ ఈ కోదాడ సత్యనారాయణ ఈ హుజూనగర్ రామకిషోర్ డీఐఓ ప్రేమ్చంద్ భూ సేకరణ విభాగం సూపర్ సీనియర్ అసిస్టెంట్ ఆకాష్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.